RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 234 ఆదివారం 23 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం




- తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యం
- మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు
- సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు

# లోక్‌సభ సీట్లు పెంచొద్దు

# రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి



- డీఎంకే నేతృత్వంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన పార్టీలకతీతంగా అఖిలపక్ష భేట
- తెలంగాణ నుంచి పాల్గొన్న సీఎం రేవంత్
- కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుంది
- దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది

లోక్‌సభ సీట్లు పెంచవద్దని, రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. చెన్నైలో డీలిమిటేషన్‌పై డీఎంకే నేతృత్వంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన పార్టీలకతీతంగా అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జనాభా ఆధారంగా చేపట్టే - మిగతా 2 లో

## డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే మనల్ని చరిత్ర క్షమించదు

- కేంద్రం వివక్షతో ఇప్పటికే దక్షిణాది నష్టపోతోంది
- డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టమని వ్యాఖ్య
- కుటుంబ నియంత్రణ పాటించిన రాష్ట్రాలను శిక్షించడం సరికాదు
- జనాభా ప్రాతిపదికన కాకుండా జీడీపీ ప్రకారం చూసుకోవాలి
- దేశంలో తెలంగాణ జనాభా 2.8 శాతం ఉంటే జీడీపీ పరంగా చూస్తే 5.1 శాతం అందిస్తోంది
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే తమను చరిత్ర క్షమించదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీలిమిటేషన్ అంశంపై అన్ని రాష్ట్రాలు ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం : దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని, డీలిమిటేషన్ - మిగతా 2 లో

## మస్క్ విషయంలో రూట్ మార్చిన ట్రంప్




- టెస్లాపై దాడి చేస్తే 20 ఏళ్ల జైలని వార్నింగ్
- యుద్ధ ప్రణాళికలను మస్క్‌తో పంచుకోకూడదని వెల్లడి
- వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయం
- పూర్తి స్వేచ్ఛనిచ్చిన ట్రంప్, తొలిసారి అందుకు భిన్నంగా

## జైలు నుంచి పోసాని విడుదల




- గుంటూరు జైలు నుంచి శనివారం ఆయన్ని రిలీజ్
- గతంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై పోలీస్ కేసు
- సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు
- ఆయనపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఫైల్

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఒక్కటైన సౌత్ స్టేట్స్!





- దేశ రాజకీయాల్లో కీలక సమావేశానికి చెన్నై వేదిక
- కేరళ, తెలంగాణ, పంజాబ్, ముఖ్యమంత్రులు కర్ణాటక డిప్యూటీ సీఎం పాల్గొన్నారు
- 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని తీర్మానం

## నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- మొత్తం 10,924 పోస్టులను మంజూరు
- కొద్ది రోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు

తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులపై ఎక్కువ దృష్టి సారించింది. కొద్ది రోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఇప్పుడు మరో సారి నిరుద్యోగ యువతకు శుభవార్త చెప్పింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు - మిగతా 2 లో

## ఎన్నికల వరకే రాజకీయాలు




- జగన్ అది తెలుసుకోవాలి
- ప్రభుత్వం మారినా, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించడం సంప్రదాయం
- జగన్ విధ్వంస పాలనలో బ్రేక్
- 16 నెలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లించాం

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 23 - 03 - 2025

## మొదటిపేజీ తరువాయి

# ఎన్నికల వరకే రాజకీయాలు



ప్రభుత్వం శాశ్వతం - రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలని మంత్రి నారా లోకేశ్ హితవు పలికారు. ప్రభుత్వం మారినా, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించడం సాంప్రదాయమన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని గతంలో జగన్ విధ్వంస పాలనతో బ్రేక్ చేశారని విమర్శించారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ బకాయిలు చెల్లించనని మొండికేశారన్నారు. టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలిపేశారని, మరికొన్నింటిని ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి నిరంకుశ మనస్తత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు. విద్యాశాఖలో 4వేల271 కోట్ల రూపాయల బకాయిలను విడతల వారీగా చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

**16 నెలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లించాం- మంత్రి లోకేశ్**

ఇప్పటికే 788 కోట్లు రూపాయలు విడుదల చేశామని, తాజాగా మరో రూ. 600 కోట్లు ఇచ్చామని చెప్పారు. త్వరలో మరో రూ. 400 కోట్లు విడుదల చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, జగన్ ఉంచి వెళ్లిన బకాయిలు భారంగా మారినా విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి లేకుండా చేయడమే తమ బాధ్యత అని లోకేశ్? తెలిపారు.

# డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే మనల్ని చరిత్ర క్షమించదు



వల్ల తెలంగాణలో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం చూపించే వివక్షతో దక్షిణాది రాష్ట్రాలు పూర్తిగా నష్టపోతాయని అన్నారు. జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించినట్లవుతుంది ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా జీడీపీ ప్రకారం చూసుకోవాలని, దేశంలో తెలంగాణ జనాభా 2.8 శాతం ఉంటే జీడీపీ పరంగా చూస్తే 5.1 శాతం అందిస్తోందని వెల్లడించారు."దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోంది. డీలిమిటేషన్ వల్ల తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుంది. జనాభా ఆధారంగా సీట్లు పెంచితే సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం. దేశ అభివృద్ధి కోసం పనిచేస్తే దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. కేంద్రం వివక్షతో ఇప్పటికే దక్షిణాది నష్టపోతోంది. డీలిమిటేషన్ దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుంది. అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉంది. భవిష్యత్తు తరాలు మన మౌనాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాయి. కుటుంబనియంత్రణ పాటించిన రాష్ట్రాలను శిక్షించడం సరికాదు. కేవలం జనాభా ప్రాతిపదికన కాకుండా జీడీపీ ప్రకారం చూసుకోవాలి. దేశంలో తెలంగాణ జనాభా 2.8 శాతం కానీ జీడీపీ పరంగా చూస్తే 5.1 శాతం" -కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.

**నియంతృత్వం దిశగా :** ఈ విధానాన్ని అవలంబిస్తే అనేక నష్టాలు ఏర్పడతాయని, దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం చేకూర్చినట్లు అవుతుందని కేటీఆర్ తెలిపారు. డీలిమిటేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం



తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు.బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అంటూ కామెంట్ చేశారు.ఆనాడు బలవంతంగా ఆంధ్రాలో కలిపారు. తెలంగాణను ఇందిరాగాంధీ మోసం చేశారు. మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదు. కానీ, బీఆర్ఎస్ మాత్రం సింగిల్‌గానే అధికారంలోకి వస్తుంది.. ఇది ఖాయం అని కేసీఆర్ అన్నారు.కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టని హామీలు కూడా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు.

# లోక్‌సభ సీట్లు పెంచొద్దు - రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి**



డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని స్పష్టం చేశారు.తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధించామని సీఎం రేవంత్ తెలిపారు. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించామన్నారు. మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధి కల్పనలో వృద్ధి సాధించామని వివరించారు. సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా, తక్కువ మొత్తం పొందుతున్నామని అసహనం వ్యక్తం చేశారు.'తమిళనాడు రూపాయి చెల్లిస్తే కేవలం 26 పైసలు పొందుతోంది. కర్ణాటక రూపాయికి 16 పైసలు, తెలంగాణ 42 పైసలు, కేరళ 49 పైసలు పొందుతోంది. బిహార్ మాత్రం రూపాయికి ఆరు రూపాయల 6 పైసలు పొందుతోంది. యూపీ రూపాయికి రూ.2.03, మధ్యప్రదేశ్ రూ.1.73 పొందుతోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాం. రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం. పారదర్శకంగా లేని డీలిమిటేషన్‌పై బీజేపీని కట్టడి చేయాల్సి ఉంది.' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుంది : లోక్‌సభ సీట్లు పెంచొద్దని, రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారని వివరించారు. డీలిమిటేషన్ రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుందన్నారు. 2001లోనూ వాజ్‌పేయూ హయాంలో సీట్లు పెంచకుండా డీలిమిటేషన్ చేశారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా డీలిమిటేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని సీఎం స్పష్టంగా చెప్పారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు."దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను ఒప్పుకునేది లేదని భేటీలో నిర్ణయం తీసుకున్నాం. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిగతా రాష్ట్రాలపై ఆధిపత్యం చలాయిస్తాయి. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. దక్షిణాది రాష్ట్రాలు, పంజాబ్ ఏకమై కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకించాలి. ప్రోరేట్ ఫార్ములాను కూడా అంగీకరించం. లోక్‌సభ సీట్లు మరో 25 ఏళ్ల పాటు పెంచకూడదు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. తాజా జనాభా లెక్కల మేరకు లోక్‌సభ సీట్ల సరిహద్దులు మార్చాలి. రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి. ప్రతి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి."

# నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




అండగా నిలవడానికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో లబ్ధిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకునే లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు వస్తుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీనుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలు మంజూరు చేస్తారు.

# మస్క్ విషయంలో రూట్ మార్చిన ట్రంప్

**మొదటిపేజీ తరువాయి**

అమెరికా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ విషయంలో అధ్యక్షుడు ట్రంప్ రూట్ మార్చారు. ఇప్పటివరకూ పూర్తి స్వేచ్ఛనిచ్చిన ట్రంప్, తొలిసారి అందుకు భిన్నంగా స్పందించారు. మస్క్‌కు ఉన్న వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా ఆయనతో అమెరికా యుద్ధ ప్రణాళికలను పంచుకోకూడదని వెల్లడించారు. మస్క్‌కు చైనాలోనూ వ్యాపారాలున్నాయని, కాబట్టి ఆయన ప్రభావితం కావొచ్చని ట్రంప్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఓవల్ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ అధికారులు యుద్ధ తంత్రాలకు సంబంధించిన కొన్ని రహస్య ప్రణాళికలను మస్క్‌కు వివరించనున్నట్లు న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన కథనం చర్చనీయాంశమైన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**'మస్క్?కు ఆ ప్లాన్లు చెప్పలేదు'**

డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్) సారథిగా ఉన్న మస్క్ శుక్రవారం పెంటగాన్‌కు వెళ్లారని, అక్కడ నిర్వహణ వ్యయాన్ని తగ్గించడంపై మాత్రమే ఆయన చర్చించారని ట్రంప్ వివరించారు. చైనాతో యుద్ధం వస్తే అమెరికా ఎలా ఎదుర్కోవాలో తెలిపే ప్రణాళికలను మస్క్‌కు అధికారులు వివరించలేదని క్లారిటీ ఇచ్చారు. అంతకుముందు పెంటగాన్?కు చేరుకున్న మస్క్?కు అక్కడి అధికారులు స్వాగతం పలికారు.



**టెస్లాపై దాడి చేస్తే 20ఏళ్లు జైలు : ట్రంప్ వార్నింగ్**

మరోవైపు ఎలాన్ మస్క్?కు చెందిన టెస్లా విద్యుత్ కార్ల సంస్థ ఆస్తులపై దాడులు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో టెస్లా కార్లపై దాడికి పాల్పడేవారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష పడేందుకు మంచి అవకాశం ఉందని ట్రంప్ వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ఈ దాడులను ప్రోత్సహిస్తున్న వారికి కూడా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. అమెరికా, ఇతర దేశాల్లో టెస్లా షోరూమ్‌లు, విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్లతోపాటు కార్ల పైనా ఇటీవల దాడులు జరిగాయి. భద్రత కరవైందన్న కారణంగా కెనడాలో అంతర్జాతీయ వాహన ప్రదర్శన నుంచి టెస్లా తన ఉత్పత్తులను వెనక్కి తీసుకుంది. మస్క్‌ను ప్రభుత్వ సామర్థ్య పెంపుదల విభాగం (డోజ్) అధినేతగా ట్రంప్ నియమించినప్పటి నుంచీ టెస్లాపై దాడులు పెరిగాయి.

# డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఒక్కటైన సౌత్ స్టేట్స్!

**మొదటిపేజీ తరువాయి**

దేశ రాజకీయాల్లో కీలక సమావేశానికి చెన్నై వేదిక అయింది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి పలువురు సీఎంలు, వివిధ పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా.. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల నేతలు కూలంకషంగా చర్చించి కీలక తీర్మానం చేశారు. 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని తీర్మానించారు. అదే సమయంలో డీలిమిటేషన్ వ్యతిరేకంగా నిర్వహించే రెండో సమావేశం తెలంగాణలో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు తమిళనాడు సీఎం స్టాలిన్.ఈ సమావేశం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వంలో జరిగింది. ఇందులో కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఒడిశా ప్రతిపక్ష పార్టీ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్-కాంగ్రెస్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత వాస్తవాలతో డీలిమిటేషన్‌ను వ్యతిరేకించారు.దక్షిణాది రాష్ట్రాల జేఏసీ తీర్మానాలను డీఎంకే ఎంపీ కనిమొళి వెల్లడించారు. డీలిమిటేషన్‌తో నష్టపోయే రాష్ట్రాల నేతలంతా కలిసి కేంద్రంపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ, టీఎంసీ హాజరుకాకపోవడంపైనా కనిమొళి రియాక్ట్ అయ్యారు. డీలిమిటేషన్ అంశంపై మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన కూడా తమతోనే ఉన్నట్టు భావిస్తున్నామన్నారు. తదుపరి సమావేశంలో వైసీపీ పాల్గొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక.. టీఎంసీ కూడా కొన్ని కారణాలతో దక్షిణాది నేతల సమావేశానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ కనిమొళి తెలిపారు.జనాభా నియంత్రణ కోసం కుటుంబ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేసి విజయం సాధించిన రాష్ట్రాలకు డీలిమిటేషన్ మంచిది కాదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకం కాదు.. న్యాయమైన డీలిమిటేషన్‌కు అనుకూలంగా ఉన్నామన్నారు. జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తక్కువగా ఉంటుంది. ఇది జరిగితే, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడానికి కష్టపడాల్సి ఉంటుంది. రైతులు ప్రభావితమవుతారు. మన సంస్కృతి, అభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. మన పౌరులు తమ సొంత దేశంలో అధికారాన్ని కోల్పోతారు. ప్రజాస్వామ్యంలో గళం విప్పలేమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్ ఈ అంశంపై బీజేపీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ముందుకు సాగుతోందన్నారు. ఇది సంకుచిత రాజకీయ ప్రయోజనాలతో ప్రేరేపించిన అడుగు అన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు పార్లమెంటులో సీట్లు అనూహ్యంగా పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీకి మంచి ప్రభావం ఉన్నందున ఇది వారికి లాభదాయకమైన ఒప్పందం అవుతుందన్నారు విజయన్.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోందన్నారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై జరిమానా విధించాలని బీజేపీ కోరుకుంటోందని ధ్వజమెత్తారు. మనది ఒకే దేశం.. దీనిని గౌరవిస్తాము, కానీ జనాభా ఆధారంగా ఈ సరిహద్దు నిర్ణయాన్ని దక్షిణ భారతదేశం అంగీకరించదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇది మనల్ని రాజకీయంగా పరిమితం చేస్తుందని, ఇది మంచి పని కాదన్నారు. నాభా నియంత్రణ, ఆర్థిక పురోగతి చేసినందుకు మనల్ని శిక్షించినట్లే అవుతుందన్నారు. బీజేపీ డీలిమిటేషన్ అమలు చేయకుండా ఆపాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ కుటుంబ నియంత్రణ విధానాలను కొనసాగిస్తూ జనాభాను నియంత్రించిందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. అదే దానిని ప్రగతిశీల ప్రాంతంగా మార్చిందన్నారు. ఎల్లప్పుడూ జాతీయ ప్రయోజనాల కోసం పనిచేశామన్న శివకుమార్.. మన రాష్ట్రాలను డీలిమిటేషన్ ద్వారా వారి సీట్లను తగ్గించడం ద్వారా శిక్షించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇది జరగనివ్వమని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. బీజేపీ గెలిచిన చోట సీట్లను పెంచాలని కోరుకుంటుందని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. ఓటమిని ఎదుర్కొన్న చోట సీట్లను తగ్గించాలని కోరుకుంటుందన్నారు. అలాంటి డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తామని పంజాబ్ ముఖ్యమంత్రి వెల్లడించారు.ఒడిశాకు చెందిన బిజు జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాల కోసం కుటుంబ నియంత్రణ పథకాల ద్వారా జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అన్యాయం అవుతుందన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అమలు చేయకూడదన్నారు. అన్ని పార్టీలతో చర్చించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై తదుపరి చర్య తీసుకోవాలని నవీన్ పట్నాయక్ సూచించారు.

# జైలు నుంచి పోసాని కృష్ణ మురళి విడుదల


**మొదటిపేజీ తరువాయి**



పోసాని కృష్ణ మురళి బెయిల్‌పై విడుదల అయ్యారు. గుంటూరు జైలు నుంచి శనివారం ఆయన్ని రిలీస్ చేశారు. గతంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై పోలీస్ కేసు నమోదైంది. సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది.సినీ నటుడు, వైసీపీ లీడర్ పోసాని కృష్ణ మురళి బెయిల్‌పై విడుదల అయ్యారు. గుంటూరు జైలు నుంచి శనివారం ఆయన్ని రిలీస్ చేశారు. గతంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై పోలీస్ కేసు నమోదైంది. సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటివరకు పలువురిని దూషించిన, ఇతర విషయాల్లో ఆయనపై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు ఫైల్ అయ్యాయి. గుంటూరు జైలు నుంచి పోసాని బయటకు వచ్చాక తీవ్ర భావోద్వేగానికి గురైయ్యారు. ఆయన్ని వైసీపీ నేతలు ఓదార్చారు. ఆయనకు రూ.లక్ష పూచీకత్తుతో పాటు దేశం విడిచి వెళ్లరాదని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది కోర్టు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిపై ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసులో కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. జైలు అధికారులు కోర్టు ఆర్డర్ కాపీలు పరిశీలించి శనివారం సాయంత్రం ఆయన్ని విడుదల చేశారు. ఫిబ్రవరి 26న పోసాని కృష్ణ మురళి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ అయ్యారు.

# గవర్నమెంట్ స్థలంలో అక్రమంగా భవన నిర్మాణం

## కాంగ్రెస్ కార్పొరేటర్ అనుచరుడి భూకబ్జా



**జూబ్లీహిల్స్, తెలంగాణ సేన న్యూస్ :** వినాయక నగర్ బస్తీలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు భూకబ్జా లకు తెగబడుతున్నారు. సిటీలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా ఆక్రమించేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారం అండ చూసుకుని ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో బరితెగిస్తున్నారని మండిపడుతున్నారు. జూబ్లీహిల్స్ పరిధి రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పీఆర్ హిల్స్ వినాయక నగర్లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అనుచరుడు రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి భవనం నిర్మిస్తున్నారని బోరబండ పోలీస్ స్టేషన్, యూసుఫ్గూడ సర్కిల్-19 డిప్యూటీ కమిషనరు ఫిర్యాదులు చేశామని చెబుతున్నారు. కబ్జా ఓనర్ దగ్గర ఇప్పటికే 6 లక్షల రూపా" బస్తి లీడర్ సింగారి శ్రీనివాస్ గారు.అలిగే రాజు,అలిగా మాణికం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశవులు, వీరు డబ్బులు తీసుకున్నారంటూ స్థానికుల ఫిర్యాదు.అధికార పార్టీ నేతలు కావడంతో అధికారులు నిమ్మకు నీరె త్తనట్లు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. కార్పొరేటర్ అనుచరుడు భవనం నిర్మిస్తున్న 80 గజాల స్థలంలో గతంలో వాటర్ ట్యాంక్ ఉండేదని స్థానికులు తెలిపారు. ఇటీవల ట్యాంక్ శిథిలమవడంతో బల్దియా అధికారులు దాన్ని తొలగించారు. దీంతో అక్కడ ఖాళీ స్థలం ఏర్పడటంతో కార్పొరేటర్ అనుచరుడు దానిపై కన్నేసి అక్రమ నిర్మాణం చేపట్టారని చెబుతున్నారు. అక్కడ భవనం నిర్మిస్తే తమ రాకపోకలకు అడ్డుగా ఉంటుందని వాపోతున్నారు.

**అనుమతులు లేనంటూ లవోకేషన్ లెటర్**

ఆక్రమణదారుడు భవన నిర్మాణాన్ని నిలిపేయాలని జీహెచ్ఎంపీ రివోకేషన్ లెటర్ పంపింది. యాజమాన్య పత్రాలు, లింక్ డాక్యుమెంట్లను సమర్పించని కార ణంగా టిజి బీపాస్ యాక్ట్-2020 కింద అక్కడ ఎటు వంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ అక్రమంగా నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించింది. అవేమీ పట్టించుకుకోని అక్రమదారుడు నిర్మాణాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తు న్నాడు. అధికారుల నుంచి నిర్మాణం చేపట్టవద్దని నోటీసు అందినా కొనసాగించడం వెనుక ఉన్న మతల వేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీని వెనుక ఎవరు న్నారనే అనుమానాలు లేవనెత్తుతున్నారు. బల్దియా అధికారులు వెంటనే స్పందించి ఆశ్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్ :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు తలపెట్టినటువంటి ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయడానికి ఏ టి యు సి నాయకత్వం వెళుతున్నారని ముందస్తు సమాచారంతో నేడు ఉదయాన్నే జగద్గిరిగుట్ట పోలీసులు ఏఐటీయూసీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టయిన నాయకులను సిపిఐ నాయకత్వం పరామర్శించి ఈ అరెస్టులను ఖండించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలపై ఇచ్చిన జీవోను అమలు చేయాలని నేడు ఇంద్ర పార్క్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తే నాయకత్వాన్ని అరెస్టు చేయడం ప్రజా పాలన కాదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరించడం తగదని కావున కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, అక్రమ అరెస్టులతో ప్రజల కోరికలను తీర్చలేరని, కావున వెంటనే ప్రజల న్యాయ మైన డిమాండ్లను నెరవేర్చాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్ర మంగా రెస్ట్ అయినటువంటి సిపిఐ ఏఐటీయూసీ నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు, కోశాధికారి సాయిలు, సిపిఐ కార్యదర్శి సహదేవరెడ్డి ఉన్నారు. అరెస్ట్ అయిన వారికి సంఘీభావంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంక టేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, కార్యదర్శి భాస్క రాచారి, సిపిఐ మండల కోశాధికారి సదానంద్,స్థానిక నాయకులు ప్రభాకర్,జంబు,సాగర్,గిరి,సామిల్, ముసలయ్య పాల్గొన్నారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాలపై అవగాహన సదస్సు






**కురవి,మహబూబాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు.జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు,పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని,రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిథుల ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్న టువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, షేర్ ఎన్జీవో నుండి వంసుదర సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ లో ఇచ్చిన భూములు తిరిగి తీసుకున్న దొరలు

## రంగారెడ్డి, సంగారెడ్డి, పాలమూరు జిల్లాల్లో వందల ఎకరాల భాగోతాలు

## నిరక్షరాస్యుల పేరుతో భారీగా సాగిన అక్రమాలు

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు

## వేల కోట్ల రుపాయల ప్రభుత్వ భూములకు రెక్కలు

## అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్



**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్, మార్చి 22 :** రంగారెడ్డి జిల్లా కొండకల్, సంగారెడ్డి జిల్లా వెలిమల గ్రామాల్లో సీలింగ్ చట్టం కింద జాగీర్దార్ల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూమిని మళ్లీ దొరలకు ఇచ్చారని, ఒకసారి సీలింగ్ లో తీసుకున్న భూములను మళ్లీ అదే దొరలకు వెనక్కి ఎలా ఇస్తారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. కొండకల్, వెలిమల గ్రామాల్లో భూముల వ్యవహారంతో పాటుగా మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలానికి చెందిన చొక్కంపేట్, తిర్మలాపూర్ గ్రామాల్లోనూ దొరలు సీలింగ్ లో ఇచ్చిన భూములను మళ్లీ తిరిగి తీసుకోవడంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేసారు.శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశం జీరో అవర్ లో అనిరుధ్ దొరలు వందల ఎకరాల భూముల విషయంలో చేస్తున్న అక్రమాలను లేవనెత్తారు. కొండకల్, వెలిమల గ్రామాలలో ఉన్న భూములను అక్కడి దొరలు ల్యాండ్ సీలింగ్ కింద ప్రభుత్వానికి అప్పగించారని చెప్పారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దొరల తాత ముత్తాతలు చదువుకోని నిరక్షరాస్యులనే నెపంతో అవే భూములను దొరలకు తిరిగి ఇచ్చారని, ఇలా ఇకటి రెండు ఎకరాలు కాకుండా ఏకంగా 1100 ఎకరాల భూముల దాకా మళ్లీ దొరల చేతుల్లోకి వెళ్లిపోయాయని తెలిపారు. దొరల కుటుంబాలలో చదువుకోని వారు ఉంటారా? అని ఆయన ప్రశ్నించారు. లాండ్ సీలింగ్ చట్టం కింద దొరల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూములను మళ్లీ వాళ్లకే ఎలా తిరిగి ఇస్తారని నిలదీసారు. ఈ భూములతో తన జడ్చర్ల నియోజకవర్గంలోని చొక్కంపేట్, తిర్మలాపూర్ గ్రామాలకు చెందిన దొరల భూములతోనూ లింక్ ఉందని వెల్లడించారు. కొండకల్, వెలిమల తరహాలోనే చొక్కంపేట్, తిర్మలాపూర్ గ్రామాల్లోనూ సీలింగ్ లో దొరల నుంచి తీసుకున్న భూముల్లో 700 ఎకరాల భూమి వరకూ సాదాబైనామాల సాయంతో దొరలు మళ్లీ తామే తీసుకున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఇదంతా గత ప్రభుత్వంలో జరిగిన వ్యవహారమని, ఈ భూముల వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, పేద దళిత, గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

**ఆ 250 ఎకరాల భూములు మాకు వద్దు :**

కాగా రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి తన తాత జగన్నాథరెడ్డి జాగీర్దార్ గా ఉండేవారని, ఖానాపూర్ తన తాత మక్తాగా ఉండేదని తెలిపారు. సీలింగ్ చట్టం వచ్చిన సమయంలో తమ కుటుంబం ఖానాపూర్ లోని వేలాది ఎకరాల భూములను ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని చెప్పారు. అయితే ఈ విధంగా తాము ప్రభుత్వానికి అప్పగించిన భూముల్లో 250 ఎకరాల భూమిని పొరపాటున మళ్లీ తమ కుటుంబానికి చెందిన బూమిగా రికార్డుల్లో రాసారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. అయితే ఈ భూములను చాలా కాలంగా పేదలు, గిరిజనులు సాగు చేసుకుంటున్నారని, 2007 వరకూ కూడా ఈ భూములకు చెందిన హక్కులన్నీ వారికే ఉండగా ఈ మధ్యకాలంలో పొరపాటున మళ్లీ వాటిని తమ కుటుంబ భూములుగా రికార్డుల్లో నమోదు చేసారని వివరించారు. అయితే ఈ భూములను దున్నుకుంటున్న పేదలకే ఆ భూములను తిరిగి ఇచ్చేయాలని కోరారు. ఈ మేరకు రికార్డుల్లో మార్పులు చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ ఇంటికి వచ్చినప్పుడు ఖానాపూర్ భూములను గురించి వినతి పత్రం కూడా ఇచ్చానని వెల్లడించారు.

**తిరుమల దర్శనం వారానికి 7 రోజులు ఇవ్వాలి :**

కాగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను టీటీడీ పట్టించుకోవడం లేదని, ఆంధ్ర రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యం ఇస్తున్న తరహాలోనే తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలపై కూడా విఐపి దర్శనాలు ఇవ్వాలనే విషయం గురించి మొదటగా తానే మాట్లాడానని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ విషయం గురించి తాను మాట్లాడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ తదితరులు కూడా మాట్లాడటంతో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై వారానికి 4 రోజులు దర్శనాలను కేటాయించడానికి అంగీకరించారని చెప్పారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు కూడా వారానికి 7 రోజులు వీఐపీ దర్శనానికి అనుమతి ఉండేదని ప్రస్తావించారు. అదే తరహాలో ఇప్పుడు కూడా తెలంగాణ ప్రజలకు వారానికి 7 రోజులు వీఐపీ దర్శనాలకు అనుమతించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. కాగా ఈ విషయాలను నోట్ చేసుకున్నామని, వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో హామీ ఇచ్చారు.

# ప్రపంచ నీటి దినోత్సవం




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** మున్సిపాలిటీలో, ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ,మునిసిపాలిటీ మరియు జిల్లా నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణీకరణ వల్ల అడవులు నశించి పోయి భూమి అంతా సిమెంటు కాంక్రీట్ జంగల్ గా మారి భూమి లో నీరు ఇంకిపోకుండ అయ్యి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయని అన్నారు. దీనికి జాగ్రత్తలు వహిస్తూ ప్రతి ఒక్క ఇంటి నిర్మాణం లో ఇంకుడు గుంటలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఉన్నారు లేనిచో నీరు లేక చెన్నై బెంగుళూరు లాగా వారానికి ఒక్క సారి మాత్రమే స్నానాలకు, తాగడానికి కూడా నియంత్రణ తో నీళ్లను లీటర్లలో కొలిచి ఇచ్చే దుర్భర స్థితులు వస్తాయని హెచ్చరించారు. సమాజంలోని ప్రతి పౌరుడు నీటిని పొదుపుగా వాడుకొని భూగర్భ జలాలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో నీటి యుద్ధాలు ప్రపంచ యుద్ధాలు కూడా రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.తర్వాత ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఈ భూమి మీద ఏడు పాళ్లు నీళ్లు మూడు పాళ్ళు మట్టి భూమి ఉన్నప్పటికీ 97.5 శాతం సముద్రాల్లోని పనికిరాని ఉప్పు నీరే అనీ,మనకు పనికొచ్చే నీరు రెండున్నర శాతం మాత్రమే మంచి నీరు అని,అందులో కూడా ఒక్క శాతం మాత్రమే భూమి ఉపరితలంలో నదులు సరస్సులలో ఉన్నాయని మిగతావి పొగమంచు, మంచు పర్వతాలు అన్నారు ఆ నీటిని కూడా వర్షం వచ్చినప్పుడు వాటిని ఇంకుడు గుంటలు చెక్ డ్యాములు ప్రాజెక్టులు చెరువులు కుంటలు ద్వారా నిలువ ఉంచుకోలేక ఎక్కువ శాతం వృధాగా సముద్రంలో కలిసిపోతున్నయని మళ్లీ వర్షాకాలం పోయిన తర్వాత నీటి కోసం అన్వేషణ జరుగుతూనే ఉంది అన్నారు ప్రభుత్వంలోని అన్ని శాఖల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వర్షకాలంలో నీటిని ఏ విధంగా నిలువ ఉంచుకోవాలో ఇంకుడు గుంతలు చెక్కుడ్యాములు చెరువులు కుంటల పూడికలు తీస్తూ నీటి సంరక్షణ చేస్తూ ఉండాలని నిరంతరం ప్రజలకు చట్టం చేసి తద్వారా అమలు చేయాలని అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు లేకుంటే కలుషిత నీరు తాగితే టైఫాయిడ్ కలరా డయేరియా లాంటి అంటూ వ్యాధులు వస్తాయి అని దానికి శుద్ధి చేసిన మంచినీటిని ప్రజలకు అందించాలని కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ ,మున్సిపాలిటీ మేనేజర్ సంపత్ కుమార్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ సూర్యతేజ, జూనియర్ అసిస్టెంట్ శివ టెక్నికల్ ఆఫీసర్ నర్సింగరావు, ప్రతిభ సంస్థ నుండి వెంకటేశ్వర్లు వినియోగదారుల జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మున్సిపాలిటీ సిబ్బంది మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరుగంటి చందర్ పాదయాత్రకు గణేష్ పల్లిలో ఘనస్వాగతం




**తెలంగాణ సేన న్యూస్ :** రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రామగుండం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పాదయాత్రగా మాజీ ముఖ్యమంత్రి వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా మార్కుక్ మండలం గణేష్ పల్లి వరకు చేరుకున్న పాదయాత్రకు మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ వారికి ఘనస్వాగతం పలికి మజ్జిగ అరటి పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,నాయకులు ఎంబరి రామచంద్రం,మంద బాల్ రెడ్డి, మ్యాకల కనకయ్య,పాండు గౌడ్, కృష్ణ యాదవ్,శ్రీరాములు,గోలి నరేందర్, రావికంటి చంద్రశేఖర్, పత్తి బాబు, భాస్కర్, అశోక్, సుధాకర్ రెడ్డి,ప్రసాద్, సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి న్యాయవాదుల వినతి





**నల్లగొండ, మార్చి 22, తెలంగాణ సేన :** చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. నాగరాజు గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. గత 20 ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరైనప్పటికీ నేటికీ ఏర్పాటు కాలేదు. నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండ వరకు, గట్టుప్పల, మునుగోడు, చండూరు ప్రజలు నల్గొండ వరకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో దూర భారం తప్పడం లేదు. నిజానికి కోర్టు ఏర్పాటుకు చండూరు అన్ని విధాల అనువుగా ఉంది. రెవిన్యూ డివిజన్ గా కూడా మారింది. చండూరు అన్ని విధాల అర్హతగా ఉన్నప్పటికీ దీనికంటే ముందు మరికొన్ని ప్రాంతాల్లో సైతం కోర్టులు ఏర్పాటయ్యాయి. ఇప్పటికైనా కోర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకటరెడ్డి, డోలే నర్సాజి, అయితగోని లాల్ బహుదూర్ గౌడ్ , బొమ్మరబోయిన వెంకన్న, భువనగిరి రవి,ఆవుల ప్రేమ్ సుందర్, గంజి వెంకటేశ్వర్లు, ఏలే గీత, బరిగల నగేష్, మోర ప్రవీణ్ కుమార్, రమేష్, బొబ్బల స్వామినాథ, బరిగల వెంకటేష్, రవి, ఏల వెంకటేశ్వర్లు, భావన ఋషి, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటితో రహదారి పై రాకపోకలకు ఇబ్బంది



**భువనగిరి , తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 22 :** వర్షపు నీళ్లతో వాహనదారులకు ,ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ,ఏర్పడడంతో తాజా మాజీ కౌన్సిలర్ పంగారెక్క స్వామి, జెసిబి మున్సిపల్ సిబ్బందితో తొలగించారు.గత రాత్రి కురిసిన భారీ వర్షానికి నల్గొండ -భువనగిరి రహదారి , పట్టణంలోని రాంనగర్ చౌరస్తా జల మయమయింది.స్థానిక వార్డ్ నాయకులు సబిత గోపాల్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత , జవాన్ నర్సింగరావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మహబుబాబాద్ రూరల్ తెలంగాణ సేన న్యూస్ :** మరిపేడ మడలం ఎల్లంపేట గ్రామంలో తోటి మిత్రుడు బత్యం,అజయ్ కరెంట్ షాక్ తో చనిపోవడం వలన 2019-2020 టెన్త్ క్లాస్ ఎల్లంపేట గ్రామానికి చెందిన స్నేహితులు 20వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



**సిద్దిపేట, తెలంగాణ సేన న్యూస్ :** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై అవాకులు చవాకులు మాట్లాడిన ప్రతాపరెడ్డి మీ తీరు మార్చుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సీనియర్ నాయకులు కొండపాక శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పోరుబాట పాదయాత్ర నిర్వహిస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర పై తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదని, గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం అసెంబ్లీకి రాకుండా ఉండడాన్ని నిరసిస్తూ కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రావాలని నిర్వహిస్తున్న పాదయాత్ర మీద విమర్శలు చేయడం మానుకోవాలని, నర్సారెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం సరికాదని ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గజల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు,గాడి పల్లి శ్రీనివాస్, జంగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, నాగరాజు నేత, అరుణ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ రహదారుల వెడల్పు కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి

## గ్రామీణ రహదారులు 3.5 మీటర్ల నుంచి 5.5 వెడల్పు

## స్పందించి ప్రణాళికలు సిద్ధం టెండర్లకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి సీతక్క



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 22 :** రాష్ట్రీయ రోడ్ల వెడల్పు కు సంబంధించిన, ప్రణాళికలు రెడీ అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడించారు.పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్లు వెడల్పు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకుపోవడం తో ,రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క ఛాంబర్ లో సమావేశమయ్యారు.గ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో గ్రామీణ రహదారులను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సూచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నామని రోడ్ల వెడల్పు కు సంబంధించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వాలి అని ఎమ్మెల్యే ను మంత్రి సీతక్క కోరారు. సందర్భంగా సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్రీయ రహదారులకు టోల్ విధించం మంత్రి కోమటిరెడ్డి వాహనదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ గ్రామీణ రోడ్లకు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని ,బడ్జెట్ చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. డబ్బులు రోడ్లుగా మండలాలను అనుసంధానించే లింకు రోడ్లు రాష్ట్రంలోని రోడ్లను పట్టించుకోకుండా,గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం సిద్దిపేట ,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాల పరిధిలోనే రోడ్లు వేశారని, బడ్జెట్ పై చర్చ సందర్భంగా మంత్రి ఆరోపించారు.

# ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు

## మీసేవ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## యాదగిరిగుట్ట తాహశీల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ ,

## సిబ్బంది తో సమీక్ష లో కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చి 22 :** ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే ,చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరిం చారు.శనివారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాల యంలో సిబ్బందిని వివరాలను, అడిగి తెలుసు కున్నారు. సమయపాలన పాటించని సిబ్బంది పై ,చర్యలకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను ,త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు.కుల ధ్రువీకరణ, ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి అని సూచించారు.కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి అని తెలిపారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి

**తెలంగాణ సేన న్యూస్ :** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై అవాకులు చవాకులు మాట్లాడిన ప్రతాపరెడ్డి మీ తీరు మార్చుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సీనియర్ నాయకులు కొండపాక శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పోరుబాట పాదయాత్ర నిర్వహిస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర పై తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదని, గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం అసెంబ్లీకి రాకుండా ఉండడాన్ని నిరసిస్తూ కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రావాలని నిర్వహిస్తున్న పాదయాత్ర మీద విమర్శలు చేయడం మానుకోవాలని, నర్సారెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం సరికాదని ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గజల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు,గాడి పల్లి శ్రీనివాస్, జంగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, నాగరాజు నేత, అరుణ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

**పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం, మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**9 మందికి 3,68,000 లక్షలు పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి**



**తెలంగాణ సేన న్యూస్ :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి అన్నారు. శనివారం చిన్న గూడూరు మండల కేంద్రంలోని వారి నివాసంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ ప్రత్యేక చొరవతో 9 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ 3,68,000 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదలకు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చెక్కులు తీసుకున్నా లబ్ధిదారులు ప్రభుత్వానికి, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి, దొంగరి నరసయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న, బి శంకర్, శివ శంకర్, వీరన్న, శ్రీకాంత్, మంగోలి గూడెం మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జంఖానగూడెం సీతానగర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి**



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 22 :** పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధిలో ,ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను, మునిసిపల్ సిబ్బందితో తాజా మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి నిర్వహించారు.జంఖానాగూడెం, సీతానగర్ వార్డులలో పేరుకు పోయిన చెత్త కుప్పలను తొలగించి, అస్తవ్యస్తంగా పెరిగిన గడ్డి ,పిచ్చి మొక్కలు తొలగించారు. వార్డులలో మురికి కాలువలు చెత్త తో నిండి సక్రమంగా నీరు ప్రవహించ ని కారణంగా, ఎక్కడికక్కడే మరుగు నీరు నిలిచి దుర్గంధం వీస్తుందని, మున్సిపాలిటీ సిబ్బందితో శుభ్రం చేయించారు. వార్డులలో దుర్గంధము వెద జల్లకుండా ,ఈగలు, దోమల సమస్యలు లేకుండా బ్లీచింగ్ పౌడర్ తో పూర్తిగా శుభ్రం చేయించినట్లు తెలిపారు. కార్యక్రమం లో స్థానిక వార్డు నాయకులు ఇట్టబోయిన సబితా గోపాల్ ,సానిటర్ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్ నర్సింగరావు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**ఏటూరునాగారం : తెలంగాణా సేన న్యూస్, మార్చ్ 22 :** ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం రోజున ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి .సుమలత, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు, టి. భావన సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మంచినీటి విలువల గురించి, నీటి వనరుల స్థిరమైన నిర్వహణను ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే సుమలత మాట్లాడుతూ మంచినీటి పరిరక్షణ నీటి యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. అలాగే భావన మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం 2025 సంవత్సరం థీమ్ మంచు పర్వతాల పరిరక్షణ గురించి భూగర్భ జలాల పరిరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్,డి .నవీన్, %చీూా% కోఆర్డినేటర్ వెంకటయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్. కనీస్ ఫాతిమా, సంపత్ ,మున్ని, జీవవేణి ,రమేష్, రాజశేఖర్ ,అభిలాష్, భాస్కర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు 73 షెడ్యూల్ లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేలో హైదరాబాద్ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఉదయాన్నే పోలీసులు ఇండ్లల్లోకి వచ్చి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా కార్యదర్శి అనంతగిరి రవి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపెల్లి మునీశ్వర్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకరావడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీస్ వాళ్ళని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటి అమలుకు కార్మికులు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక నిర్బంధాన్ని ప్రయోగించి కార్మిక ఉద్యమాలను అణిచివేయాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ అవివేకమని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గ పోరాటాలను అణిచివేస్తే ఏమి జరిగిందో గుర్తెరిగి పాలన చేయాలని హితువు పలికారు ఎన్ని ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూస్తే అంత వ్యతిరేకత ప్రజల్లో వస్తదని అన్నారు.

## ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

**పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలు**



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** నియోజకవర్గం నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయిపటేల్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు షీ టీం గురించి అవగాహన



**కొత్తగూడ తెలంగాణ సేన :** " ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం, కొత్తగూడ నందు విద్యార్థినిలకు షీ టీం గురించి నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలు గురించి అవగాహన సదస్సు" మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ సార్ వారి ఆదేశానుసరంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్,కొత్తగూడ, మహబూబాబాద్.ఈ అవగాహన కార్యక్రమం నందు కొత్తగూడ పిఎస్ ఎస్ హెచ్ ఓ కుశ కుమార్ గారు, సునంద మహబూబాబాద్ ఉమెన్ ఎంపవర్మెంట్ సిబ్బంది అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద షీ టీం గురించి గురించి వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు గురించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై సునంద గారు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటిను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని షీ టీం ను సంప్రదించడానికి విధానాన్ని ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 350మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై కుశ కుమార్ వివరిస్తూ.. విద్యార్థిని లందరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, మరియు దయాల్ 100యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, అందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, టీనేజ్లో ఉండేటటువంటి అట్రాక్షన్లకు లోను కాకుండా చదువులపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచిం చారు. మహబూబాబాద్ ఉమెన్ ఎంపవర్మెంట్ సిబ్బంది పిల్లలకు మానవ క్రమ రవాణా మరియు బాల్య వివాహాల గురించి వివరిం చారు.ఈ ప్రోగ్రాం లో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల హై స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కల్పన మరియు అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి సౌభాగ్య, కొత్తగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఈ సంవత్సరం (2025-26) బడ్జెట్లో వ్యవసాయ రంగానికి మీ ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా నిరాశ జనకంగా ఉన్నవి. ఎన్నికలకు ముందు మీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతులకు ఇచ్చిన హామీలకు, ఈ బడ్జెట్లో మీ ప్రభుత్వం కేటాయించిన నిధులకు ఎలాంటి సమతుల్యత లేదు. వ్యవసాయ అనుబంధ రంగాలను రైతులను, వ్యవసాయ కూలీలను, కౌలు రైతులను, వ్యవసాయ యాంత్రికరణను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టుగా స్పష్టంగా కనబడుతుంది.

**రైతు రుణమాఫీ ముగిసినట్లేనా...**

రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొద్దిమంది రైతులకు, కొంత మేరకు మాత్రమే రుణమాఫీ చేసింది .ఈ బడ్జెట్ లో రైతు రుణమాఫీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వరంగల్ జిల్లాలో ఉన్న రైతులకు 40 శాతానికి మించి కాలేదు ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు కనీసం ఈ బడ్జెట్ లో నైనా నిధులు కేటాయించి 100% రుణమాఫీ చేస్తారని అనుకున్నాం కానీ ఈ బడ్జెట్ ను చూసినట్లయితే రుణమాఫీ కథ ముగిసినట్లుగానే కనబడుతుంది. రెండు లక్షల పైబడిన రైతులు బయట ఫైనాన్స్ లల్లో బంగారాన్ని కుదువబెట్టి,ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి బ్యాంకులో కట్టి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు వారికి ఈ బడ్జెట్ నిరాశపరిచింది.

**వ్యవసాయ కూలీలకు మొండి చేయి చూపిన ప్రభుత్వం...**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది అనేక ఆంక్షలు విధించి వ్యవసాయ కూలీల ఎంపికలో మోసం చేసింది అంతేకాకుండా ఈ సంవత్సరం బడ్జెట్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు కేటాయింపులు శూన్యం 0. భవిష్యత్తులో ఈ పథకం కొనసాగుతుంది అన్న నమ్మకం కూడా వ్యవసాయ కూలీలకు లేదు. కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తాము అని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్నట్టుగా ఈ బడ్జెట్లో కనబడుతుంది.

**వ్యవసాయ యాంత్రికరణ పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం...**

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిగా అటుకెక్కించి నట్టుగా ఈ బడ్జెట్లో కనబడుతుంది వ్యవసాయ రంగాన్ని ఆధునీకరి ంచడంలో యాంత్రికరణ పాత్ర చాలా కీలకమైంది. గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోగా ఈ సంవత్సరం ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో 60 కోట్ల రూపాలను వ్యవసాయ యాంత్రికరణకు సబ్సిడీ రూపంలో కేటాయించగా నేడు ఆ పథకాన్ని నిలిపివేశారు. ఇప్పటికే సబ్సిడీ కింద ఈ పథకం ద్వారా వ్యవసాయ మోటర్లు పైపులు తీసుకున్న రైతులకు కంపెనీలకు బిల్లులు చెల్లించడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది.

**రైతులకు మద్దతు ధర మాయమాటలేనా...**

రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వడ్లకు మాత్రమే బోనస్ కింద డబ్బులు చెల్లించారు అది కూడా పూర్తిస్థాయిలో రైతులకు అందలేదు. ఈ సంవత్సరం బడ్జెట్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద ఒక్క రూపాయి కూడా కేటాయిం చకపోవడం దురదృష్టకరం. మిర్చి , పత్తి పండించిన రైతులకు ఈ సంవత్సరం మద్దతు ధర లభించక అపారంగా నష్టపోవడం జరిగింది. మార్కెట్లో మొక్కజొన్న ధర కూడా రోజురోజుకు తగ్గుతున్నది కావున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు మక్కలు కొనుగోలు చేయాలి. ధరలు స్థిరంగా లేకపోవడం ప్రైవేట్ వ్యాపారస్తులు మార్కెట్లో సిండికేట్ గా దోపిడీ చేయడంతో రైతులు పెట్టుబడి కూడా పొందలేకపోతున్నారు,

**హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మరియు ఆయిల్ ఫామ్ రైతులకు కరువైన ప్రోత్సాహకం...**

ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం నేటి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బాధాకరం. వేలాది ఎకరాలలో ఈరోజు రైతులు ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారు, భవిష్యత్తులో ఈ పంటలను కాపాడుకోవడానికి, సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రభుత్వం వెంటనే నిధులను కేటాయించాలి.హార్టికల్చర్ యూనివర్సిటీ కేంద్రానికి కేవలం స్వల్పకాలికంగానే నిధులు కేటాయించడం జరిగింది. జీతాలు మరియు నిర్వహణకు మాత్రమే ఈ నిధులు సరిపోతాయి . గత ప్రభుత్వంలో కొత్తగా మంజూరైన హార్టికల్చర్ రీసెర్చ్ కేంద్రాలకు ఈ ప్రభుత్వము పట్టించుకోవడం లేదు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లిలో కొత్తగా మంజూరైన హార్టికల్చర్ ర్రీసెర్చ్ సెంటర్ కు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం స్థానిక శాసనసభ్యులు మంత్రులు కూడా ఈ విషయమై ఎలాంటి చొరవ చూపకపోవడం ఈ ప్రాంతా అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడమే.

# తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

**నల్లకుంట ఆరోపణలపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ**




**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్,మార్చి 22 :** జడ్చర్ల పట్టణంలోని నల్లకుంట చెరువు కబ్జా విషయంలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. నల్లకుంట ఎఫ్.టీ.ఎల్ పరిధిలో జరిగిన భూ కబ్జాపై వెంటనే చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించాలంటూ గత ఏడాది సెప్టెంబర్ మాసంలో నీటిపారుదల శాఖ అధికారులను తాను ఆదేశించానని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో సాక్ష్యాన్ని కూడా మీడియాకు విడుదల చేసారు.జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి 14వ వార్డు పరిధిలో ఉన్న నల్లకుంట చెరువులో భూకబ్జా జరుగుతోందని ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు, ఆయన అనుచరుల ప్రమేయం ఉందంటూ కొంత మంది మీడియా, సోషియల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని శనివారం విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. గత ఏడాది సెప్టెంబర్ 9న చంద్రా గార్డెన్స్ లో తాను మీడియా సమావేశం నిర్వహించిన సమయంలోనే నల్లకుంట చెరువులో భూకబ్జా విషయం తన దృష్టికి రాగా, కబ్జాలకు పాల్పడింది ఎవరైనా వారిపై చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కమీషనర్, పోలీసుల సహాయంతో నల్లకుంట చెరువు ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆ సమయంలో అక్కడే ఉన్న ఇరిగేషన్ ఇఇ కృష్ణమోహన్ ను తాను ఆదేశించానని, దీనికి మీడియా ప్రతినిధులే సాక్ష్యమని వివరించారు. అయితే ఆ తర్వా నల్లకుంటలో ఆక్రమణలు తొలగించకపోవడానికి న్యాయపరమైన వివాదాలే కారణమని తనకు అధికారులు చెప్పారని తెలిపారు. అక్కడ భూకబ్జా వెనుక ఎవరు ఉన్నారో అధికారులను అడిగినా తెలుస్తుందన్నారు. తాము ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వ్యక్తులు ఎవరో తెలుసుకోకుండా తన సోదరుడు దుష్యంత్ రెడ్డి, ఆయన అనుచరుల మీద తప్పుడు ప్రచారం చేయడం తగదని చెప్పారు. తన మీద, తన సోదరుడి మీదా నిరాధారమైన ఆరోపణలు చేస్తే తాను సహించేది లేదని, అలాంటి వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. భూకబ్జాలకు తాను వ్యతిరేకమని, ఎవరు కబ్జాలకు పాల్పడినా తాను సహించబోనని స్పష్టం చేసారు.

**ఆక్రమణలను తొలగిస్తాం: ఇరిగేషన్ డిఇఇ**

న్యాయపరమైన వివాదాల కారణంగానే నల్లకుంట చెరువులో ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందని ఇరిగేషన్ శాఖ డిఇఇ కృష్ణ ఈ సందర్భంగా చెప్పారు. ప్రస్తుతం న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో నల్లకుంటలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిందిగా మున్సిపల్ కమీషనర్, జడ్చర్ల ఎమ్మార్వోలకు లేఖలు రాసామని వెల్లడించారు. రికార్డుల ప్రకారం నల్లకుంట 10 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 7 ఎకరాలే మిగిలి ఉందన్నారు. ఈ 7 ఎకరాలలోనూ సంధ్యారాణి ఇతరులు 2 ఎకరాల్లో కబ్జా చేసి, అక్కడి భూమిలో మొరంనింపి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టారని చెప్పారు.గత ఏడాది జనవరి నెలలోనే ఈ విషయం తమ దృష్టికి రాగా ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, అయితే ఈ విషయంగా రెండు సార్లు హైకోర్టులో కేసులు వేయడంతో ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందని తెలిపారు. అయితే ఇటీవల ఈ కేసులో తీర్పు వెలువరించిన న్యాయస్థానం ఎప్.టీ.ఎల్ పరిదిలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి అనుమతించిందని వివరించారు. ఈ నేపథ్యంలోనే కమిషనర్ కు, ఎమ్మార్వోకు లేఖలు రాసామని వారి సహాయంతో నల్లకుంట చెరువులోని ఆక్రమణలను తొలగిస్తామని ప్రకటించారు. నల్లకుంటలోని భూ కబ్జా ఆక్రమణలను వెంటనే తొలగించాలంటూ గత ఏడాది సెప్టెంబర్ లోనే స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశించిన మాట వాస్తవమేనని స్పష్టం చేసారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే





**బాసర,తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ అమ్మవారిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే.చింతల రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతొ కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.వీరికి అంతకుముందు బిజెపి మండల అధ్యక్షుడు.పుట్నాల. సాయినాథ్ పటేల్ ఘనంగా స్వాగతం పలికారు.అమ్మవారి సన్నిధిలోనీ ప్రత్యేక పూజలు అక్షరాభ్యాసం మండపంలో ఆలయ అర్చకుల చేత కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు రామచంద్ర రెడ్డి దంపతులకు అమ్మవారి హారతి,తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి.పోగుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1నుండి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**



**నిర్మల్,తెలంగాణ సేన న్యూస్ :** రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన శనివారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. ప్రజలెవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యాన్ని ఇవ్వవద్దు అన్నారు. సన్న బియ్యం జారీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. వేసవికాలం ఎండలు అధికంగా ఉన్నందున్న రేషన్ దుకాణాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలుకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం వేణుగోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆడవాళ్లకే ఎక్కువగా చలి తీవ్రత



చలి తీవ్రత ఏమాత్రం తగ్గడంలేదు. ఉదయం తొమ్మిది దాటుతున్నా.. గజగజా వణకడం మాత్రం తప్పడంలేదు. అయితే, చలిలో ఆడవాళ్లే ఎక్కువగా వణుకుతుండటం ఎప్పుడైనా గమనించారా? 'అది నిజమే!' అని వైద్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. పురుషులతో పోలిస్తే, మహిళలే ఎక్కువగా చలి బారినపడతారట. ఇందుకు కారణాలు అనేకం. అందులో మొదటిది.. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత. నెలసరి కారణంగా శరీరంలో.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇవి, శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, మహిళల్లో జీవక్రియ రేటు తక్కువగా ఉండటం కూడా మరో కారణం. దీనివల్ల శరీరంలో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. ఉష్ణోగ్రత తగ్గడం వల్ల వారికి మరింత చలిగా అనిపిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువ మొత్తంలో పేరుకుపోయే కొవ్వు.. అంతర్గత వేడిని ప్రసరింపజేసే రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఫలితంగా, మహిళలు మరింత చలిని అనుభవిస్తారని నిపుణులు చెబుతున్నారు.

## ఇలాంటి ఆహారాలు మీ కిడ్నీలను దెబ్బతీస్తాయి.. వెంటనే వాటికి గుడ్ బై చెప్పండి



కిడ్నీ మన శరీరానికి అవసరమైన అవయవాలలో ఒకటి. ఇది శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలోని ఈ ముఖ్యమైన భాగాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ఈ 5 ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి అనారోగ్యకర ఆహారాల గురించి తెలుసుకుందాం. మీరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురైనట్లయితే పాల ఉత్పత్తులకు అంటే చీజ్, క్రీమ్, వెన్న వంటి పూర్తి కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దీంతో కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అలాగే, మీరు టమాటాలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది మూత్రపిండాలకు హానికరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటానికి, టమాటాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి ఆహారాన్ని తాజాగా ఉంచడానికి, అధిక సోడియం ఉపయోగిస్తారు. ఇది రక్తపోటును పెంచుతుంది. మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే, నారింజ కూడా. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మూత్రపిండాలకు హానికరం. మీరు మీ ఆహారంలో నారింజను కూడా చేర్చుకుంటే, ఈరోజే దానికి వీడ్కోలు చెప్పండి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి రెడ్ మీట్ చాలా హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీకి ఎక్కువ నష్టం వాటిల్లుతుంది.

## ఆర్ఎంపి లకు తక్షణమే శిక్షణ అందించాలి

**జైనాత్ డివిజన్ అధ్యక్షులు మోహన్**



**జైనాథ్:మార్చ్ 22:తెలంగాణ సేన :** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అతి తక్కువ ధరకే ప్రథమ చికిత్సలు చేస్తున్న ఆర్ఎంపి పిఎంపి లకు తక్షణమే శిక్షణ ప్రక్రియను అందించి ఉపాధి కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు అన్నారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ఆరోగ్య పరిరక్షణలో ఎంతో ఉపయోగపడుతున్న ఆర్ఎంపీలను విస్మరించడం తగదని ఈ సందర్భంగా తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీలకు శిక్షణ ప్రక్రియను ప్రారంభించారని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆర్ఎంపీలకు గుర్తింపును ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు ఆయన గుర్తు చేశారు. ఆర్ఎంపీలకు గుర్తింపునివ్వగా పోవడానికి తోడు కేసులు నమోదు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శిక్షణ అందించి గుర్తింపు ప్రక్రియను వేగంతం చేయాలని కోరారు.

## పోరుగంటి చందర్ పాదయాత్రకు గణేష్ పల్లిలో ఘనస్వాగతం



**తెలంగాణా సేన న్యూస్ :** రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రామగుండం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల పోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పాదయాత్రగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా మర్కుక్ మండలం గణేష్ పల్లి వరకు చేరుకున్న పాదయాత్రకు మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ వారికి ఘనస్వాగతం పలికి మజ్జిగ అరటి పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి, మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,నాయకులు ఎంపిపి రామచంద్రం,మండ బాల్ రెడ్డి, మ్యాకల కనకయ్య,పాండు గౌడ్, కృష్ణ యాదవ్,శ్రీరాములు,గోలి నరేందర్, రావికంటి చంద్రశేఖర్, పత్రి బాబు, భాస్కర్, అశోక్, సుధాకర్ రెడ్డి,ప్రసాద్, సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ కో ఆప్షన్ సభ్యుడు హైమద్



**సిద్దిపేట, తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మంద స్వామి (ముదిరాజ్ ) ఈ విషయం తెలుసుకొని శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కో ఆప్షన్ హైమద్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి మా వంతు సహాయంగా దశదినకర్మకి కావలసిన నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకు జానీ, జహంగీర్, అబ్బు, అహ్మద్, మంద భాస్కర్, భూములు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో సైన్స్ స్ఫూర్తి



'ఎవరో చెప్పారని, లేదా సంప్రదాయమని, లేదా నీకు నీవే ఊహించుకొని దేనినీ నమ్మొద్దు! చెప్పిన గురువు మీద గౌరవంతో విన్నదంతా నమ్మొద్దు! నీకు నువ్వే పరీక్షించి, విశ్లేషించుకుని అది మంచిదని, సమాజానికి మేలు చేస్తుందని బోధపడిన తర్వాతే దాన్ని స్వీకరించు, దాన్ని నీ పథంగా అందుకో !' అని రెండున్నర వేల సంవత్సరాల క్రితం బుద్ధుడు చెప్పాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా పరిగణించి ముందుకెళ్లాలో తెలియజెప్పడానికి ఈ మార్గాన్ని ఆయన సూచించాడు. దీనినే ప్రపంచవ్యాప్తంగా 'సైంటిఫిక్ టెంపర్' అనే దానితో సమానంగా పరిగణిస్తున్నారు. 'సైంటిఫిక్ టెంపర్' అనే మాటను తొలుత వాడింది సిద్ధాంతకర్త కాదు, భాషావేత్త అసలే కాదు. జవహర్‌లాల్ నెహ్రూ 1946లో తన పుస్తకం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఈ మాటను మొదటిసారి ఉపయోగించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఈ భావన మరింత గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించింది. 1958లో సైన్స్ పాలసీ వచ్చినప్పటి నుంచి ఈ మాటను విరివిగా వాడటంతోపాటు సైన్స్‌- సమాజం మధ్యనున్న సంబంధ బాంధవ్యాలను బలోపేతం చేయడానికి కృషి పెరిగింది. 'సైన్స్ టెంపర్' అనే మాటను తెలుగులో 'సైన్స్ అభినివేశం' లేదా 'శాస్త్రీయ అభినివేశం' అని అనువాదం చేసుకోవచ్చు. ప్రశ్నించడం, పరిశీలించడం, పరిక్షించడం, ప్రతిపాదించడం, విశ్లేషించడం, సమాజానికి అనువర్తింప చేయడం, ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించడం వంటివి ఈ కోవలోకి వస్తాయి. ప్రపంచంలో భారతదేశమే తొలిసారి తన రాజ్యాంగంలో ఈ 'సైంటిఫిక్ టెంపర్' గురించి పేర్కొన్నది. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నియమాలని విధిగా గౌరవిస్తూ జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలని మొదలయ్యే ప్రాథమిక విధులు పౌరులకు ఉంటాయని ఆర్టికల్ 51 (ఎ) హెచ్ చెప్తుంది. ఇందులో ఎనిమిదవది అయిన హెచ్.. '...' అని వివరిస్తున్నది. ఈ మాటలను జాగ్రత్తగా గమనిస్తే సైంటిఫిక్ టెంపర్‌తో పాటు మానవత, జిజ్ఞాస, సంస్కరణ అనే భావనలు కూడా కనబడతాయి. ఈ నాలుగింటిని కలగలిపి మన దృష్టి పథాన్ని రూపొందించుకోవాల్సింది ఉంటుంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఈ 'హెచ్' అధికరణం వచ్చి అంతర్భాగమైంది. మరి భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంత ఖర్చు పెడుతున్నదనే సందేహం రాకమానదు. జీడీపీలో 0.66 శాతమే భారతదేశం ఇం దుకు కేటాయించింది. నిజానికి ఒక శాతం చేస్తున్నట్లు రెండు దశాబ్దాల గా మనం వింటున్నాం, కానీ వాస్తవరూపం ధరించలేదు. తమ తలసరి ఆదాయంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3.07, చైనా 2.4, దక్షిణ కొరి యా 4.5 శాతం చొప్పున ఖర్చు పెడుతున్నాయి. కనుకనే, ఆ మేరకు ఫలితాలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి పరిశోధనలు చేయ డం వల్లే పారిశ్రామికంగా ఆ దేశాలు లాభదాయకమైన స్థానంలో ఉండగలుగుతున్నాయి. ఉత్తమమైన మానవ వనరులున్న మన దేశం కనీసం ఒక శాతం ఖర్చు పెట్టగలిగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

# పౌరసత్వం కోసం ప్రసవాలు



పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి స్థానికంగా పిల్లలు పుడితే తమ దేశ పౌరసత్వం ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ విధానం ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానున్నది. అంటే ఫిబ్రవరి 19 వరకు పుట్టే పిల్లలకు మాత్రమే పుట్టుకతో అమెరికా పౌరసత్వం వస్తుంది. అందుకే 'అమ్మ' ఆత్మ ఆత్మఘోషపడుతున్నది. 7, 8 నెలల గర్భిణులుగా ఉన్న తల్లులు ముందస్తు ప్రసవాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా, భారత జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాలోని భారతీయ మహిళలు 2 రోజులుగా ప్రసూతి దవాఖానలకు పోటెత్తుతున్నారు. 7 నెలలు నిండని గర్భిణులు కూడా ప్రసవాలకు ప్లాన్ చేస్తున్నట్టు అమెరికాలోని భారతీయ వైద్యులు ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. అమెరికాలో హెచ్-1బీ, ఎల్-1 తాత్కాలిక వీసాలపై లక్షల మంది జీవిస్తున్నారు. వీళ్లంతా అమెరికాలో శాశ్వత పౌరసత్వం కోసం ఇచ్చే గ్రీన్‌కార్డు కోసం నిరీక్షిస్తున్నారు. 'తాము ఆరేండ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నామని, ఇదొక్కటే తమకు స్థిరత్వాన్ని ఇవ్వగలదు' అని ప్రియా అనే ఓ గర్భిణీ చెప్తున్నది. తమ బిడ్డ అమెరికాలో పుడితే జన్మతః పౌరసత్వం వస్తుందని ఎదురు చూశామని, ట్రంప్ నిర్ణయంతో భయాందోళనకు గురైనట్టు ఆమె తెలిపారు. 'చాలా త్యాగాలు చేసి ఈ అమెరికా వచ్చాము, కానీ, ట్రంప్ నిర్ణయంతో దారులు మూసుకుపోయాయనే భావన కలుగుతున్నది' అని ఓ తండ్రి చెప్తున్నారు. 'తమకు పుట్టే బిడ్డ ద్వారా పౌరసత్వం వస్తుందని భావించామని, ఇప్పుడు తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది' అని ఆయన ఆందోళన చెందుతున్నారు. పిల్లల ద్వారా పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు చాలా రిస్క్ చేస్తున్నారు. నెలలు నిండకున్నా ముందస్తు ప్రసవాల కోసం సిద్ధమవుతున్నారు. దీనివల్ల తల్లీ బిడ్డలిద్దరికీ ప్రాణాపాయమని వైద్యులు చెప్తున్నా, పౌరసత్వమే జీవిత పరమావధిగా వారు భావిస్తున్నారని అక్కడి వైద్యుల మాటల్లో స్పష్టమవుతున్నది. అంటే, ఇప్పుడు పౌరసత్వం కోసమే ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపడం వల్ల.. ప్రసవం సమయంలో సమస్యలు గట్టెక్కినా.. ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? నెలలు నిండని బిడ్డ జీవితాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఊపిరితిత్తులు ఎదగకపోవడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లతో బాధపడాల్సి ఉంటుంది. ఉన్న ఊరు కన్నతల్లి వంటిదని మన పెద్దలు ఏనాడో చెప్పారు. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్లి జీవించినా తిరిగి రావాల్సింది సొంత గ్రామానికే. అయినా ప్రపంచం కుగ్రామమైన నేపథ్యంలో ఎవరు ఎక్కడ నివసిస్తే ఏమున్నది. అమెరికా పౌరసత్వ మోజులో పడి నిండు గర్భిణుల ప్రాణాలను పణంగా పెట్టడం భావ్యమేనా? భావితరాల బతుకు ను ప్రశ్నార్థకం చేయడం సమంజసమేనా? ముమ్మాటికీ కాదు. అందుకే మాతృ దేశానికి దూరంగా జీవిస్తున్న భారతీయులు కనీసం మాతృత్వపు మాధుర్యాన్నైనా ఆస్వాదించాలి. ఎవరో దయతలచి ఇచ్చే పౌరసత్వం కోసం కన్న పేగును దూరం చేసుకోవద్దు. కడుపు కోతను మిగుల్చుకోవద్దు. అమ్మతనాన్ని అవహేళన చేయవద్దు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లిన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలు తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటిలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు



జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. జామ ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

**నోటి సమస్యలకు..**

జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెన్ను నొప్పికి..**

ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కుర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

**నిద్రలేమి సమస్యకు..**

రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా జామ ఆకులతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# దక్షిణాది గొంతు నులుముతున్న డీ లిమిటేషన్



ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని 'ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్' అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు. 'జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!' అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు. నేడు 'ఆదాయం కొద్దీ జీఎస్టీ- జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ' అంటూ%ౌ% 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్తిండియా పాలకులు. నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నాయి దక్షిణ భారత రాష్ట్రా లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో 'డీ లిమిటేషన్' అంటే, జనాభా ప్రాతిపదికన 'ఎంపీ' సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష. ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్తిండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి - బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, 'నవరత్న' హోదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్తిండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్. డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్తిండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. 'దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు' అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్తిండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ -పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు. నేటి నార్తిండియా పాలకులు గూడ 1.'హిందూత్వ' నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా 'ప్రాంతీయ పార్టీల ముక్త భారత్' లక్ష్యంతో దూసుకువెళ్తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు. అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్తిండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్తిండియా పాలకులారా.. ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖ్యంగా 'డీ లిమిటేషన్ ప్రక్రియను' జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి. తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు 'బలూచిస్థాన్' విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్తిండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించాలె



రైతు సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఏ మాత్రం మారడం లేదు. రోజురోజుకు వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తూ వస్తున్నాయి. ఫలితంగా అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతూ సతమతమవుతున్నారు. దిక్కులేక ఆత్మహత్యే శరణ్యం అనుకుంటున్నారు. దేశాన్ని 60 ఏండ్లకు పైగా కాంగ్రెస్ పాలిస్తే, పదిహేను సంవత్సరాలకు పైగా బీజేపీ పాలించిది. కానీ, మన దేశంలో భూ సమస్య సమస్యగానే మిగిలి ఉన్నది. పంటలకు గిట్టుబాటు ధర లేదు. సరళీకరణ ఆర్థిక విధానాలతో దేశ రైతాంగం బతుకు మాత్రం మారడం లేదు. 1990 నుంచి 2014 వరకు అధికారిక లెకల ప్రకారం%ౌ% 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు జాతీయ నేర పరిశోధక సంస్థ తెలిపింది. ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులను అమలుచేస్తామని చెప్పి రైతులను బీజేపీ మోసం చేసింది. రైతుల ఆదాయాన్ని పెంచుతామని చెప్పి 2019 ఎన్నికల్లో అన్నదాతలను మరోసారి వంచించింది. హామీలను అమలు చేయడం పక్కనపెడితే మోదీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటున్నది. వ్యవసాయం మొత్తాన్ని కార్పొరేట్లకు అప్పగించాలనే కుట్రతో ముందుకుసాగుతున్నది. అందులో భాగంగానే రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చింది. దేశ రైతాంగం 13 నెలల పాటు ఉద్యమిస్తే కానీ ఆ చట్టాలను రద్దు చేయలేదు. ఈ ఉద్యమంలో 800 మంది రైతులు అమరులయ్యారు. అందుకే, 2024 ఎన్నికల్లో బీజేపీకి పూర్తి మెజారిటీ రాలేదు. చిన్నాచితకా పార్టీలతో కలిసి ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. అయినప్పటికీ ఆ పార్టీ తీరు మారడం లేదు. ఇప్పుడు కొత్తగా దేశంలోని మొత్తం మార్కెట్లను కార్పొరేట్లకు అప్పజెప్పాలనే ఉద్దేశంతో నూతన వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను తయారు చేసింది. ఇదే జరిగితే పంటలకు కనీస మద్దతు ధర దక్కే అవకాశం లేకుండా పోతుంది. రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. విద్యుత్తు సవరణ బిల్లు, అటవీ సంరక్షణ నియమాల పేరిట అనేక కుట్రలకు తెర లేపుతున్నది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎరువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. పంటల బీమాను అమలుచేయడం లేదు. రైతులకు అవసరమైన సీసీఐ, నాఫెడ్ తదితర ప్రభుత్వ సంస్థలను ఎత్తివేస్తున్నది. వ్యవసాయ ఉత్పత్తులను తకువ ధరకు కొనుగోలు చేసి ఎకువ ధరకు అమ్మే కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలను కేంద్రం అమలుచేస్తున్నది. ఈ సమస్యలన్నింటినీ అధిగమించలేక ఏటా 10 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి నిధులను ఏటేటా తగ్గిస్తూ వస్తున్నాయి. రాష్ట్రం శాసనసభా సమావేశాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వానికి విన్నపం ఏమంటే రైతు సమస్యలపై శాసన సభలో కేంద్ర ప్రభుత్వానికి తీర్మానంచేసి పంపించాలి. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

# మనసులేని సర్కార్




ఎస్సీల సంక్షేమ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు ఏడాదిన్నర పాలనా కాలంలో ఎస్సీల సంక్షోభ రాష్ట్రంగా మార్చింది. తరతరాలుగా వెంటాడుతున్న వివక్ష, అణచివేత, అసమానత, అందుబాటులో లేని విద్య వెరసి సామాజిక, రాజకీయ, ఆర్థికరంగాల్లో ఎస్సీలు వెనుకబాటుతనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాలుగా పోరాటాలు సాగాయి. ఉమ్మడి ఏపీలో ఎస్సీ సబ్‌ప్లాన్ అడుగు ముందుకు పడని దుస్థితి. పేరుకే బడ్జెట్‌లో కొండంత నిధుల కేటాయింపులున్నా, ఆచరణలో అవి రవ్వంతైనా ఖర్చుకాకపోయేటివి. పైగా ఆ నిధులను పక్కదారి పట్టించేవాళ్లు. ఖర్చంతా కేవలం కాగితాలపైనే. దళితులపై ప్రేమంతా మాటల్లోనే. ఇదీ%ౌ% ఎస్సీలను నాటి పాలకులు వంచిస్తూ వచ్చిన తీరు! అదే ఆనవాయితీని ఇప్పుడున్న రేవంత్ సర్కార్ కొనసాగిస్తున్నది! 2023 నవంబర్‌లో ఎస్సీల గురించి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీల అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలపై హామీ ఇచ్చారు. పాలనలోకి వచ్చి సుమారు ఏడాదిన్నర పూర్తవుతున్నా నేటికీ ఎస్సీ అభివృద్ధి శాఖకు కనీసం మంత్రిని కూడా నియమించని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నది. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం 2017 పూర్తిగా విస్మరించిన ముఖ్యమంత్రి ఆ శాఖలను తన దగ్గరే పెట్టుకొని ఈ ఏడాది కాలంలో ఏ ఒక్కరోజు కూడా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించలేదు. ఎస్సీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు ఉన్న ప్రేమను తెలియజేస్తున్నది. ఇది ప్రజా ప్రభుత్వమని గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి అటు అధికారులతో, ఇటు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సమీక్షించడం పూర్తిగా మర్చిపోయి సంక్షేమాన్ని సంక్షోభంగా మార్చివేసిండు. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కాంగ్రెస్ ప్రభుత్వం రూ.33,127 కోట్లు కేటాయించింది. డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా రూ.23,303 కోట్లు మిగిలిపోయాయి. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు రూ.17,056 కోట్లు కేటాయించగా, డిసెంబర్ నెలాఖరు నాటికి రూ.6,766 కోట్లు ఖర్చుచేసింది. రూ.10,299 కోట్లు మిగిలిపోయాయి. ఆ మిగిలిన నిధుల సంగతిని మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో వెల్లడించలేదు. ఖర్చు చేయంగా మిగిలిన నిధుల సంగతేమిటని ఎస్సీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించినట్టు గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ అసలు కేటాయించిన నిధులు రూ.26,615 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై నిజాలు దాచి దళితులను మోసం చేసింది. 2024-25 బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి కేవలం 2 కోట్లు కేటాయించి, దళిత డిక్లరేషన్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం' ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తామన్న రూ.12 లక్షలు ఏ విధంగా ఇస్తారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలి. 2025-26 బడ్జెట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదు! 15 నెలల నుంచి కార్పొరేషన్‌లో ఎలాంటి నిధులు లేవు. రాష్ట్రంలో అన్ని విభాగాల నుంచి ఎన్ని నిధులు ఖర్చయ్యాయి. మరి ఎందుకు ఎస్సీల నిధులు మిగతా శాఖల నిధుల కంటే ఎందుకు తక్కువనో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పథకం ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నదో తెలుస్తుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 నెలల నుంచి పాలనలో మా ఎస్సీ వర్గాల ప్రజలు గుర్తుకురాలేదా? తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా రక్షణ కల్పించారు. ఏదైనా ఆర్థిక సంవత్సరంలో ఆ నిధులు పూర్తిగా ఖర్చుగాని పక్షంలో ఈ చట్టం ప్రకారం వాటిని తర్వాతి సంవత్సరానికి కచ్చితంగా బదలాయింపు చేసేలా నిబంధనలు తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా సత్వర అభివృద్ధిని సాధించేందుకు తనదైనరీతిలో పాలన కొనసాగించారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు భద్రత పొందడమే లక్ష్యంగా, గత చట్టానికి భిన్నంగా తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక అభివృద్ధి (ప్రణాళిక, కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2017ను పకడ్బందీగా రూపకల్పన చేశారు. ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరం రాష్ట్రం మొత్తం ప్రగతి పద్దు వ్యయంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు నిధులను కేటాయిస్తున్నది. నిధుల ఖర్చుకు గత చట్టంలో 10 ఏండ్ల కాల పరిమితి ఉండగా, తెలంగాణ చట్టంలో దానిని తొలగించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.1,08,754.54 కోట్లను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కేటాయించడం మరో విశేషం. అక్షరాలా లక్ష కోట్లు.. ఎస్సీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు చేసింది! చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత కుటుంబానికి రూ.10 లక్షల సహాయం నూరు శాతం గ్రాంట్‌గా అందించింది. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించనవసరం లేదు. ఈ గ్రాంట్ దళితులు తమకు నచ్చిన, ఇష్టం వచ్చిన ఉపాధిని ఎంచుకొని, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రభుత్వం అండదండగా నిలిచింది. ఈ క్రమంలో వేలాది కుటుంబాలకు దళితబంధును మంజూరు చేసింది. మరో 1.30 లక్షల మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళితబంధును రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. కానీ, గత బడ్జెట్‌లో కాని, ఈ బడ్జెట్‌లో కాని దళిత బంధుకు నిధులు కేటాయించకపోవటంతో దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దళిత బంధు పథకం కింద కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకూ 50 వేల మంది లబ్ధిదారులకు 5 వేల కోట్ల రూపాయలను అందించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి 17,700 కోట్లు కేటాయించింది. రెండవ విడత లక్షా 30 వేల మందికి దళిత బంధు పథకం అందించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం దళితబంధు పథకాన్ని అమలుచేసింది. ప్రభుత్వం ఇచ్చే లైసెన్స్‌లలో దళితులకు 15 శాతం రిజర్వేషన్లు కూడా అమలుచేసింది. ఫర్టిలైజర్ షాపుల కేటాయింపులో, హాస్పిటల్ హాస్టల్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో, మెడికల్ షాపుల కేటాయింపుల్లో రిజర్వేషన్ అమలుచేసింది. రాష్ట్రంలో కేటాయించిన 2,616 వైన్ షాపుల్లో 261 షాపులు దళితులకు కేటాయించింది. కేసీఆర్ ప్రభుత్వం రూ. 147 కోట్లు ఖర్చు చేసి ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని' నెలకొల్పింది. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద రూ.20 లక్షల ఆర్థికసాయం అందించింది. దళితుల గృహావసరాల కోసం 101 యూనిట్ల వరకూ విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసింది. షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రగతినిధి చట్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం అమలుపరిచింది. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్ని వర్గాలు సుభిక్షంగా వర్ధిల్లాయి. కానీ, నేడు ఆ పరిస్థితి కనుమరుగైంది.

# భారత్ భవిష్యత్తుపై రెండు దృక్కోణాలు


తమిళనాడు పాలక పార్టీ నాయకులు, బీజేపీ రాజకీయవేత్తల మధ్య మాటల యుద్ధాన్ని రెండు భాషల (తమిళం, హిందీ) మధ్య పోరాటంగా పత్రికలలో చిత్రిస్తున్నారు. ఈ వర్ణన సరైనదే కానీ, సంపూర్ణమైనది కాదు. విశదంగా చూస్తే అధికార భాషా చర్చ రెండు భిన్న భారత్ భావనలకు ప్రాతినిధ్యం వహిస్తోంది: మొదటి భావన రాజకీయాలలోను, సంస్కృతిలోను వైవిధ్యం, వ్యత్యాసాన్ని స్వాగతించేది కాగా రెండో భావన అవ్యక్త ఆదర్శం 'ప్రమాణీకరణ, సజాతీయత, కేంద్రీకరణ'. తమిళనాడులో హిందీ పట్ల వ్యతిరేకతకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. **1937**లో మద్రాస్ ప్రెసిడెన్సీలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దశల వారీగానే అయినప్పటికీ పాఠశాలల్లో హిందీ బోధనను తప్పనిసరి చేసింది. ఇందుకు కారకుడు అయిన నాటి మద్రాస్ ప్రధానమంత్రి (ముఖ్యమంత్రికి అప్పటి వాడుక అది) సి.రాజగోపాలాచారి ఆ తరువాత హిందీకి వ్యతిరేకమయ్యారు. **1950**వ ఆరంభం నాటికే ఆయన, ఇప్పటి తమిళ రాజకీయవేత్తలవలే, మాతృభాషకు అదనంగా ద్వితీయ భాషనేదైనా బోధించవలసివస్తే అది ఇంగ్లీషే అవ్వాలి కాని, హిందీ కాకూడదని వాదించారు. **1965**లో ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి హిందీని దేశవ్యాప్తంగా అధికార భాషగా అమలుపరిచేందుకు ప్రయత్నించారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఆంగ్లంలో కాకుండా హిందీలో జరగాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మద్రాసు రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తాయి. ఆనాడు ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న డీఎంకే హిందీ వ్యతిరేక ఆందోళనను తనకు అనుకూలంగా ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి పొందింది. తమిళుల మనోభావాలను గాయపరిచిన హిందీ ఉత్తర్వును శాస్త్రి ఉపసంహరించుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రతిష్ఠకు తీరని విఘాతమేర్పడింది. తమిళనాట దశాబ్దాలుగా ప్రాబల్య పార్టీగా ఉన్న కాంగ్రెస్ **1967**లో అధికారాన్ని కోల్పోయింది. తదాది తమిళనాడులో ఏదో ఒక ద్రావిడ పార్టీ మాత్రమే అధికారంలో ఉంటూ వస్తోంది. ఈ చరిత్ర అంతా ఎమ్‌కె స్టాలిన్, ఆయన సలహాదారులకు బాగా తెలుసు. హిందీ పట్ల తీవ్ర వ్యతిరేకత **1960**ల్లో ఒక ఆధిపత్య రాజకీయ పార్టీని అధికారం నుంచి కూల్చి వేసినట్టుగానే ఇప్పుడు కూడా ఆ వ్యతిరేకత వర్తమాన ఆధిపత్య పార్టీని దూరంగా ఉంచుతుందనేది వారి సునిశ్చిత విశ్వాసం. తమిళనాడులో రాజకీయంగా విస్తరించి అధికార జయ పతాక నెగురవేసేందుకు బీజేపీ శతవిధాల ప్రయత్నిస్తోంది. నరేంద్ర మోదీ విశేష ప్రచారం కల్పించిన 'కాశీ%-%తమిళ్ సంగమం' కార్యక్రమం, కొత్త పార్లమెంటు భవనంలో 'సెంగోల్' ప్రతిష్ఠాపన, ఒక మాజీ ఐపీఎస్ అధికారిని తమిళనాడులో హిందూత్వ ఉద్ధారకుడుగా నిలబెట్టేందుకు బీజేపీ అగ్రనాయకత్వం వినియోగిస్తున్న శక్తియుక్తులను పరిశీలిస్తే తమిళనాట అధికారాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ ఎంతగా ఆరాటపడుతుందో అర్థమవుతుంది. హిందీ విధింపుపై తమిళనాడు వ్యతిరేకతకు రాజకీయ, సాంస్కృతిక ప్రాతిపదికలు ఉన్నాయి. అయినప్పటికీ మౌలిక రాజ్యాంగ స్ఫూర్తికి అది పూర్తిగా అనుకూలంగా ఉన్నది. **1976** వరకు విద్య రాష్ట్ర జాబితాలోని అంశంగా ఉండేది. అత్యవసర పరిస్థితి కాలంలో దానిని ఉమ్మడి జాబితాలో చేర్చారు. నిరంకుశపాలనలో ఏకపక్షంగా జరిగిన మార్పు అది. ఆ రాజ్యాంగ సవరణ ఆధారంగానే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తాను నిర్దేశించిన విద్యా విధానాన్ని అనుసరించి తీరాలని తమిళనాడును ఒత్తిడి చేస్తోంది. లేనిపక్షంలో నిధులను ఉపసంహరించకుంటామని బెదిరిస్తోంది. తమిళనాడు వైఖరిని వ్యతిరేకిస్తున్నవారు వివిధ కమిషన్లు సిఫారసు చేసిన త్రిభాషా సూత్రాన్ని ప్రస్తావిస్తున్నారు. పాఠశాల బాలలు మాతృభాష, ఇంగ్లీష్‌తో పాటు మూడో భాషనూ నేర్చుకోవాలని ఆ సూత్రం ప్రతిపాదించింది. అయితే హిందీ రాష్ట్రాలలో మూడో భాషగా సంస్కృతాన్ని మాత్రమే బోధించడం జరుగుతోంది. యూపీ, బిహార్‌ల్లో ప్రభుత్వ పాఠశాలల్లో తమిళం లేదా కన్నడం లేదా బెంగాలీ లేదా మలయాళ భాషను ఎన్నడూ మూడో భాషగా బోధించిన దాఖలాలు లేవు. కనీసం మరాఠీ లేదా గుజరాతీని సైతం బోధించలేదు. ఈ త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు అమలుపరచలేదు. ఉత్తరాది రాష్ట్రాలలో అది ఆచరణలో ఎలా పరిణమించిందన్నది తమిళనాడు అభ్యంతరాలను ధ్రువపరిచింది. జాతీయ సమైక్యతను పెంపొందించడానికి బదులుగా ప్రభుత్వ ప్రాయోజిత హిందీ విస్తరణ వాదానికి త్రిభాషా సూత్రం ఒక అనుద్దేశపూర్వక సాధనమయింది. సరిగ్గా ఈ కారణంగానే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కూడా త్రిభాషాసూత్రాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ విషయమై ప్రధానమంత్రి మౌనంగా ఉన్నప్పటికీ హోం మంత్రి మాత్రం విభిన్న రాష్ట్రాల మధ్య కమ్యూనికేషన్ మాధ్యమంగా హిందీ మాత్రమే ఉండాలని ఉంటుందని పదే పదే ఉద్ఘాటిస్తూ వస్తున్నారు. ఆంగ్లంలో మాట్లాడే భారతీయుల పట్ల తన అయిష్టతను సైతం ఆయన పదే పదే వ్యక్తం చేస్తూనే ఉన్నారు. **1965** నుంచి **2014** దాకా అర్ధ శతాబ్దం పాటు హిందీయేతర రాష్ట్రాలలో హిందీని ప్రోత్సహించేందుకు కేంద్రం శ్రద్ధగా ప్రయత్నించలేదు. అయినప్పటికీ హిందీ దేశ వ్యాప్తంగా వ్యాపించింది. అంతర్ రాష్ట్ర వలసలు, మరీ ముఖ్యంగా సినిమాలు, టీవీ మాధ్యమం ద్వారా ఆ భాషా వ్యాప్తి జరిగింది. బాంబే హిందీ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో ఉపయోగించే హిందీ మృదువైన, వ్యవహారిక హిందుస్థానీయే గానీ ఆకాశవాణి, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలలో ఉపయోగించే సౌలభ్యమూ, సౌందర్యమూ కొరవడిన, మితిమీరిన స్థాయిలో సంస్కృతీకరణ అయిన హిందీ కాదు. మోహన్ భగవత్ ఇటీవల కేరళలో ఒక సమావేశంలో మాట్లాడుతూ హిందువులు ఆంగ్ల భాషను త్యజించాలని కోరారు. ఒకప్పుడు లోహియా వలే ఇప్పుడు ఆరెస్సెస్ అధినేత కడా ఇంగ్లీష్‌ను ఆంగ్ల మానస పుత్రులైన భారతీయుల భాషగా పరిగణిస్తున్నారు. వలసపాలన భావ దాస్యంలో ఉన్నవారు ఆ భాషను ఔదలదాలుస్తున్నారనేది వారి ఆరోపణ. ఇంగ్లీష్ త్వరలోనే భారత్ నుంచి బహిష్కృతమవుతుందని లోహియా భావించారు. ఆయన ఆశించినట్టు జరగ లేదు. ముఖ్యంగా **1990**ల నుంచి ఇంగ్లీష్ శీఘ్రగతిన వ్యాప్తి చెందింది. ప్రభుత్వ ప్రాపకం ద్వారా కాకుండా ఇతరేతర రీతుల్లో అది వ్యాప్తి చెందింది. సాఫ్ట్‌వేర్ బూమ్ ఇందుకొక ప్రధాన కారణం. మన ఇంజినీరింగ్ కళాశాలలు అన్నీ ఇంగ్లీష్‌లోనే బోధించడం వల్లే అది సంభవించింది. సామాజిక చలనశీలతకు మార్గంగా, వృత్తిపరమైన పురోగతికి సోపానంగా, విశాల ప్రపంచాన్ని అర్థం చేసుకునేందుకు ఒక ప్రధాన గవాక్షంగా ఆంగ్ల భాష గుర్తింపు, ప్రాధాన్యాన్ని పొందింది. ఆధునిక వృత్తులలోకి ప్రవేశించేందుకు దళితులు ఆంగ్ల భాషను నేర్చుకుని తీరాలని ప్రముఖ మేధావి చంద్రభాన్ ప్రసాద్ చాలా సంవత్సరాలుగా వాదిస్తున్నారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యాలు లేక పోవడం వల్లే ఆధునిక వృత్తులలో దళితుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని ఆయన విశ్వసిస్తున్నారు. 'ఇంగ్లీష్ సివంగి పాలు వంటిది, ఆ పాలను తాగిన వారే గర్జించగలరన్న' అంబేద్కర్ మాటలను తన వాదనకు మద్దతుగా ఆయన తరచు ఉటంకిస్తుంటారు. మాతృభాషా అభిమానంతో కన్నడ సాహిత్యలోక దిగ్గజాలు పాఠశాలల్లో ఆంగ్ల భాషను బోధించ వద్దని విజ్ఞప్తి చేసినప్పుడు దళిత మేధావులు గర్జిస్తూ ఇలా ప్రతిస్పందించారు: తొలుత మీరు మాకు సంస్కృతాన్ని నిరాకరించారు. ఇప్పుడు ఇంగ్లీష్‌నూ అదే విధంగా నిరాకరిస్తున్నారు. మీ అగ్రకుల ప్రాముఖ్యాన్ని, నిలబెట్టుకునేందుకే మీరు ఇలా చేస్తున్నారు. నరేంద్ర మోదీ అధికారానికి రావడానికి ముందు కాలంలో హిందీ, ఇంగ్లీష్ రెండూ దేశవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందాయి. వ్యాకరణ సమ్మతంగా రాయలేక పోయినప్పటికీ, స్ఫుటంగా మాట్లాడలేకపోయినప్పటికీ ఇప్పుడు చాలా మంది భారతీయులు ఆ రెండిటిలో ఏదో ఒక భాషను గానీ లేదా రెండిటినీ గానీ అర్థం చేసుకోగలుగుతారు. హిందీయేతరులు హిందీని, భారతీయులు ఇంగ్లీష్‌ను ఇలా ఆదరంగా స్వీకరించడమనేది స్వచ్ఛందంగా, స్వతస్సిద్ధంగా జరిగిందని చెప్పి తీరాలి. ఇది దేశ ప్రజలపై రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఆరోగ్యకరమైన ప్రభావాన్ని చూపింది. విషాదేమేమిటంటే ఈప్రక్రియ మరింత ప్రగతిశీలంగా ముందుకు సాగకుండా సంఘ్ పరివార్ రాజ్యాధికారాన్ని ఉపయోగించి ఆంగ్లాన్ని అణచివేసి హిందీని సర్వత్రా ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తోంది. హిందువులు మాత్రమే ఈ దేశ సహజ పౌరులు అన్న వారి సంకుచిత విశ్వాసం వల్లే ఇలా వ్యవహరించడం జరుగుతోంది. భాషా రంగంలో జాతీయ సమైక్యతకు హిందీ ఉపయోగపడుతుందని వారు విశ్వసిస్తున్నారు. హిందువులే ఈ దేశ నిజమైన పౌరులు అని చెప్పుతూ భారతీయ ముస్లింలను తులనాడుతూ అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న ప్రయత్నాలను ఇదే కాలమ్‌లో గతంలో పలుమార్లు వివరించాను. అయితే నేను తమిళనాడులో ఓటు వేయడం లేదు. కుటుంబ పాలన విషయంలో కాంగ్రెస్‌కు తీసిపోని డీఎంకే పట్ల నాకు అభిమానమూ లేదు, నేను ఆ పార్టీ పక్షపాతినీ కాను. అధికార భాషపై ఘర్షణ రెండు పాలక పార్టీల మధ్య కాదు, అది మన దేశం గురించిన రెండు దృక్కోణాల మధ్య ఘర్షణ. వాటిలో ఒకటి - వస్త్రధారణ, ఆహార అలవాట్లు, వివాహ బంధం, దైవ ప్రార్థన విషయంలో భారతీయుల స్వేచ్ఛను సమర్థించేది, సంపూర్ణంగా ప్రోత్సహించేదికాగా మరొకటి ఆ స్వేచ్ఛ స్థానంలో అన్నిరకాల నిర్దేశాలు, నిషిద్ధాలు విధించేది.

# సుంకాలపై సమష్టి పోరాటం




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ షేక్ స్పియర్‌ను చదివారో లేదో గాని ఆ మహాకవి మాటలలోని సత్యాన్ని బాగానే గ్రహించారు: 'స్నేహంలో చిత్తశుద్ధిలేని ముఖస్తుతి ఉన్నది'. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయిన తన స్నేహితుడు డోనాల్డ్ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తిన మోదీ వలసలు, వీసాలు, వాణిజ్య సమతుల్యత, సుంకాలు, అణు ఇంధనం, దక్షిణ చైనా సముద్రం, బ్రిక్స్, క్వాడ్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మొదలైన అంశాలపై స్వదేశానికి అనుకూలంగా ట్రంప్‌తో సంప్రతింపులు జరపగలననే ఆశాభావంతో ఉన్నారు. అధ్యక్షుడు ట్రంప్ నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. అంతకు మించి ఉండరు. ప్రధానమంత్రి నరేంద్రీ మోదీ మూడో పదవీ కాలం ఇంకా నాలుగు సంవత్సరాలు ఉన్నది. మరోసారి కూడా ప్రధానమంత్రి కావాలని ఆయన ఆశిస్తున్నారని చెప్పవచ్చు. అయితే నాలుగు సంవత్సరాల ఉమ్మడి వ్యవధిలో సమస్యలు అన్నిటినీ పరిష్కరించడం సాధ్యం కాదన్నది స్పష్టం. రాబోయే అమెరికా ప్రభుత్వం రిపబ్లికన్ పార్టీది అయినా, డెమొక్రాటిక్ పార్టీది అయినా ట్రంప్ విధానాలను కొనసాగించక పోవచ్చు. ఈ సంభావ్య పరిణామమే భారత్‌కు మొదటి పాఠం కావాలి. ప్రభుత్వాధినేతల మధ్య వ్యక్తిగత స్నేహ సంబంధాలకు అతీతంగా పరిస్థితులను సమగ్రంగా చూడాలి. ట్రంప్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ఆయనకు ఒక స్నేహితుడు ఎప్పుడు శత్రువు అవుతాడో, ఒక శత్రువు ఎప్పుడు మిత్రుడు అవుతాడో ఎవరూ చెప్పలేరు. పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రధాని మోదీ ఘనంగా ప్రశంసించారు.ఆయన వినమ్రతను, కష్టాల నుంచి బయటపడగల శక్తిని బాగా మెచ్చుకున్నారు. ద్వితీయ పర్యాయం అధ్యక్ష పదవీ కాలంలో సాధించాల్సిన లక్ష్యాల విషయమై ట్రంప్ మొదటిసారి కంటే బాగా సన్నద్ధమయ్యారని మోదీ అన్నారు. ఆయనకొక మార్గదర్శక ప్రణాళిక ఉన్నదని, వేసే ప్రతి అడుగు లక్ష్య పరిపూర్తికి తోడ్పడేదిగా ఉంటుందని మోదీ అన్నారు. మోదీ ఇంకా ఇలా అన్నారు: 'తాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించగల శక్తిమంతమైన పాలనాదక్షుల బృందానికి బాధ్యతలు అప్పగించారు. సమర్థులైన ఆ అధికారులు అధ్యక్షుడు ట్రంప్ దార్శనికతను అమలుపరచగలరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను'. అమెరికా ప్రజలు అందరూ ఈ ప్రశంసతో ఏకీభవించకపోవచ్చు. సెనేటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు అందరూ ఆయా ప్రభుత్వ విభాగాలకు ట్రంప్ ఎంపిక చేసుకున్న అధికారులు అందరూ శక్తి మంతులని, పాలనా దక్షులని భావించడం లేదు. ట్రంప్ దార్శనికత అమెరికాకు గానీ, ప్రపంచానికిగానీ శ్రేయస్సును సమకూర్చేదని అమెరికా ప్రజలు అందరూ భావించడం లేదు. డోనాల్డ్ ట్రంప్ తన దార్శనికతను అమలుపరచడమనేది భారత్‌కు శుభవార్త కాబోదు. తన లక్ష్యాల పరిపూర్తిలో ట్రంప్ సఫలమయితే దాని పర్యవసానాలు భారత్‌కు ఎలా ఉంటాయో చూద్దాం: సరైన పత్రాలు లేకుండా అమెరికాకు వలస వెళ్లిన భారతీయులు (దాదాపు 7 లక్షల మంది అని అంచనా) దాదాపుగా అందరినీ తిరిగి భారత్‌కు పంపించి వేస్తారుబీ అమెరికాలో గ్రీన్‌కార్డ్ ఉన్న భారతీయులకు అమెరికా శాశ్వత పౌరసత్వాన్ని నిరాకరించే అవకాశమున్నదిబీ విద్యాధికులు, వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్ 1బి వీసాల జారీని గణనీయంగా తగ్గించివేస్తారుబీ హార్లే డేవిడ్‌సన్ బైక్‌లు, భౌర్బన్ విస్కీ, జీన్స్, ఇతర అమెరికన్ సరుకులపై దిగుమతి సుంకాలను తగ్గించడం భారత్‌కు అనివార్యమవుతుందిబీ భారత్ నుంచి అల్యూమినియం, ఉక్కు ఎగుమతులు, బహుశా ఇంకా ఇతర భారతీయ సరుకులపై అమెరికా భారీ స్థాయిలో సుంకాలు విధించే అవకాశమున్నదిబీ భారత్‌లో ఉద్యోగాలను సృష్టించే పరిశ్రమలను నెలకొల్పకుండా అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తారు.అంతర్జాతీయ సంబంధాలలో ట్రంప్ పోకడల విషయాన్ని చూద్దాం. పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటే నరేంద్ర మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? ఆ సముద్ర మార్గంలో భారత్, ఇతర దేశాల ఓడల రాకపోకలకు అనుమతించినంతవరకు ఎవరూ నిరసన తెలుపకపోవచ్చు. అయితే పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకోవడమనేది నిస్సందేహంగా ఒక దురాక్రమణే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే. గ్రీన్‌ల్యాండ్‌ను ఏదో ఒక విధంగా అమెరికా స్వాయత్తం చేసుకుంటే మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? గ్రీన్‌ల్యాండ్ మనకు సుదూరంలో ఉన్న దీవి కనుక, అమెరికా చర్యకు మనం ఆందోళనపడవలసిన అవసరం లేదని భారత్ భావిస్తుందా? కొన్ని 'దురాక్రమణలను' క్షమించవచ్చుగానీ రష్యా మరిన్ని ఉక్రెయిన్ ప్రాంతాలను, తైవాన్‌ను చైనా స్వాధీనం చేసుకుంటే భారత్ ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఆక్సాయిచిన్, అరుణాచల్‌ప్రదేశ్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు చైనా ప్రయత్నిస్తేనో?! భారత్, చైనాల మధ్య యుద్ధం తప్పక సంభవిస్తుంది. ఆ యుద్ధంలో మనకు మద్దతుగా ఏ దేశం నిలబడుతుంది? ఆధునిక దౌత్యం వ్యక్తిగత స్నేహాలను మించిన వ్యవహారం. డెమొక్రాటిక్ పార్టీతో నెలకొల్పుకున్న స్నేహ సంబంధాలను వదులుకుని ట్రంప్ పార్టీకి మోదీ మళ్లీ ప్రాధాన్యమిస్తారా? ఏది ఏమైనా జనవరి 20, 2029 తరువాత ట్రంప్ అధికారంలో ఉండరు. తదుపరి అధ్యక్షుడు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన నాయకుడు కావచ్చు. గత పది సంవత్సరాలుగా దేశీయ పరిశ్రమల సంరక్షణ విధానానికి నరేంద్ర మోదీ ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. ఆయన దాన్ని ఘనంగా ఆత్మనిర్భరత అని చాటుతున్నారు. తన స్నేహితుడు డాక్టర్ అర్వింద్ పనగరియాతో సహా పలువురు ఆర్థికవేత్తల విజ్ఞతాపూర్వక సలహాలు, సూచనలను పెడచెవిని పెట్టి మోదీ ప్రభుత్వం 500కు పైగా సరుకుల దిగుమతులపై సుంకాలు, సుంకాలేతర చర్యలు చేపట్టింది. భారతీయ సరుకులపై అమెరికా వసూలు చేస్తున్న అధిక సుంకాలపై మోదీ నిరసన తెలిపినప్పుడు ఆయన ఆక్షేపణలను ట్రంప్ మహాశయుడు పూర్తిగా కొట్టివేశాడు. ఏప్రిల్ 2, 2025 నుంచి పూర్తి స్థాయిలో సుంకాల సమరాన్ని ప్రారంభించేందుకు ట్రంప్ ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది.ట్రంప్‌తో మోదీ దోస్తీ, ముఖ ప్రీతి మాటలు బాగానే ఉన్నాయి గానీ, ట్రంప్ సుంకాల సమరం నుంచి ఇండియాను మినహాయించడానికి అవి తోడ్పడుతాయా? ట్రంప్ విధించే ప్రతీకార సుంకాలను భారత్ ప్రతిఘటిస్తుందా? సూత్రబద్ధ చర్చలు, సంప్రదింపులే దౌత్యానికి హృదయం వంటివి. ముఖస్తుతి మాటలు ఎంతమాత్రం దౌత్య వ్యవహారం కాబోవు. ఆచరణాత్మక వైఖరి నిండుగా ఉన్న ఫ్రిడ్రిచ్ మెర్జ్ (కాబోయే జర్మన్ ఛాన్సలర్), ట్రంప్ విసురుతున్న సవాళ్లకు దీటుగా ప్రతిస్పందిస్తున్న కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, 27 యూరోపియన్ యూనియన్ దేశాలను సంఘటితం చేసిన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్‌లు అంతర్జాతీయ చట్టాలు, ఒడంబడికలను విచక్షణారహితంగా ఉల్లంఘించకుండా ట్రంప్‌ను అడ్డుకోవడంలో విజయం సాధించే అవకాశమున్నది. న్యాయ నియమాల ప్రాతిపదికన పోరాడేవారి పక్షాన భారత్ నిలబడి తీరాలి.

# వాస్తవాలకు దూరంగా భూరికార్డులు



నమ్మకమైన భూమి రికార్డు లేకుండా, హేతుబద్ధమైన, చట్టబద్ధమైన భూపరిపాలన అసాధ్యం. నేడు మండలం నుంచి జిల్లా స్థాయి వరకూ వచ్చే భూసంబంధిత ఫిర్యాదులలో చాలా మట్టుకు భూమి రికార్డులపైనే ఉంటున్నాయి. ఈ మధ్య ఒక ఆదివాసీ గ్రామ గిరిజనులపై ఏడు ఇంజక్షన్ దావాలు వేసారు. ప్రతివాదులు సాగు అనుభవంలో ఉన్నారు. కాని వారి వద్ద ఎలాంటి లిఖిత సాక్ష్య పత్రాలు లేవు. వారి సాగు అనుభవాన్ని రికార్డు చేయలేదు. ప్రతివాదులు సాగులో లేరు, అయినా వారి వద్ద అన్ని రికార్డులు ఉన్నాయి. మరికొంత విచారణ చేస్తే, ఈ కేసులు వేయడానికి ముందు వెబ్ లేండ్ భూమి రికార్డులో కావలసిన విధంగా మార్పులు చేసారని తేలింది. మరింత లోతుకు వెళ్తే అల్లసాని పెద్దన్న పేరుతో కొన్ని ఎంట్రీలు ఉన్నాయని తెలిసింది. శ్రీకృష్ణ దేవరాయుల అష్ట దిగ్గజాలు మా ఊరికే వచ్చినట్లు ఉన్నారని ఒక ఆదివాసీ యువకుడు చమత్కరించాడు. నిజానికి ఇవి 1975 భూ సంస్కరణల చట్టం ద్వారా స్వాధీనం చేసుకున్న సీలింగ్ మిగులు భూములు. ఈ కేసులలో కోర్టు సాగులో ఉన్న వారికి వ్యతిరేకంగా తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులు ఇచ్చింది. అంటే భూ మాఫియా మొదటి రౌండ్‌లో పై చేయి సాధించినట్టే! ఇందుకు కారణం తప్పుడు భూమి రికార్డు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడే నాటికి, రెండు చోట్ల మూడు రకాలైన భూవిధానాలు అమలులో ఉన్నాయి.మద్రాస్‌లో భాగంగా ఉన్న నేటి ఆంధ్రప్రదేశ్‌లో జమీందారీ, రైత్వారీ విధానాలుబీ తెలంగాణలో నైజాం విధానం అమలవుతూ వచ్చాయి. అందుచేత ఆయా ప్రాంతాలలోని భూమి రికార్డులలో తేడా కనిపిస్తుంది. 1948 జమీందారీ రద్దు చట్టం తరువాత, ఆంధ్ర జమీందారీ ప్రాంతాలలో సర్వే %ఽ% సెటిల్మెంట్ జరిపి వాటిని రైత్వారీ విధానంలోకి తెచ్చారు. అంతేకాదు, ఇనాముల రద్దు చట్టం, ఆదివాసీ ప్రాంతాలలో ముఠాదారి వ్యవస్థను రద్దు చేసి వాటిని కూడా రైత్వారీ విధానంలోకి మార్చడంతో ఆంధ్ర ప్రాంత భూమి రికార్డుల మధ్య సారూప్యత ఏర్పడింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రెండు రకాలైన భూమి రికార్డులు ఉనికిలోకి వచ్చాయి. తెలంగాణ భూమి రికార్డు. ఆంధ్ర భూమి రికార్డు. తెలంగాణలో ఒక రెవిన్యూ గ్రామానికి 48 భూమి రికార్డులు ఉండగా, ఆంధ్ర ప్రాంతంలో 38 ఉండేవి. 1976లో తెలంగాణ రికార్డులను 48 నుండి 21కి, 1979లో ఆంధ్ర ప్రాంతంలో 38 నుండి 23కు తగ్గించారు. రెండు ప్రాంతాలలో ఉన్న రికార్డులను ఒకే విధంగా మార్చేందుకు ఒక నిపుణుల కమిటీని వేసారు. ఆ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 1992లో ఉమ్మడి రాష్ట్రం అంతటా ఒక రెవిన్యూ గ్రామానికి 11 రికార్డులుగా నిర్ణయించారు. భూమి రికార్డుల అవసరం ఎందుకంటే భూ పరిపాలన కోసం అని జవాబు. భూ పరిపాలన అంటే రైతుల నుంచి భూమి శిస్తు వసూలు మొదటి అవసరం. ఆ శిస్తు కట్టే బాధ్యుడిని గుర్తించడం రెండవ అవసరం. రైతుల నుంచి వచ్చే భూమి శిస్తు ప్రభుత్వ ఆదాయంలో ఒక అప్రధాన వనరుగా మారేకొద్దీ భూమి రికార్డుల యాజమాన్యంపై ప్రభుత్వాలకు ఆసక్తి తగ్గుతూ వచ్చింది.1984 జనవరి నెలలో భూమి శిస్తును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చారిత్రకంగా భూమి రికార్డులు ఉనికిలోకి వచ్చిందే శిస్తు వసూలు కోసం. రాజ్యం (స్టేట్) ఆ ఆదాయం వద్దనుకున్నాక వాటి ప్రాథమిక లక్ష్యం ఎగిరిపోయింది. ఉమ్మడి రాష్ట్రం భూమి శిస్తు కమిషనర్ ఆ మిగిలిన 11 రికార్డులలో ఏవి ఉంచాలి, వేటిని తుంచాలి, ఉంచదలచుకున్న రికార్డులలో ఎలాంటి మార్పులు చేయాలనే దానిపై 2004లో అధికారులతో ఒక కమిటీ వేసారు. పనిలో పనిగా భూమి రికార్డుల కంప్యూటరైజేషన్ యోచన కూడా చేయమన్నారు. కమిటీ 65 పేజీల నివేదిక ఇచ్చింది. ఉన్న 11 రికార్డులలో మూడు (భూమి రికార్డులు నెంబర్ 3-ఎ, 8, 4బి) అవసరం ఇక లేదని తేల్చారు. మిగిలిన వాటిలో మార్పులను ఆ కమిటీ సూచించింది. అంటే ఒక రెవిన్యూ గ్రామానికి 11 రికార్డుల నుంచి 8కి తగ్గాయి. వీటిలో జనన, మరణాల రిజిస్టర్లు తీసివేస్తే 6 మిగిలాయి. భూమికి సంబంధించిన రికార్డులు రెవిన్యూ శాఖ వద్ద మాత్రమే కాదు, మరో రెండు శాఖల వద్ద కూడా ఉంటాయి. అవి సర్వే %ఽ% సెటిల్మెంట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖలు. ఈ మూడూ దేనికి అదే స్వతంత్ర శాఖలు. 2006లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు కమిటి తన నివేదికలో భూమి రికార్డుల స్థితిపై చర్చించి మూడు సిఫార్సులు చేసింది. ఇందులో%-% మొత్తం భూమి రికార్డు, భూ పరిపాలనను 'టైటిల్ గ్యారంటీ' (టోరన్స్ సిస్టం)లోకి మార్చాలన్నది మొదటి సూచన. వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద టైటిల్ గ్యారంటీ చట్టానికి మూలాలు ఇక్కడే ఉన్నాయి. మూడు శాఖలను కలిపి ఒకే ఒక సమీకృత భూపరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నది రెండవ సిఫారసు. భూమి రికార్డుల నిర్వహణ గ్రామ రెవిన్యూ అధికారి చేతిలో వుంటుంది. కరణాల వ్యవస్థ రద్దు తరువాత, గ్రామ రెవిన్యూ వ్యవస్థపై గత 25 సంవత్సరాలలో ఐదుసార్లు మార్పులు చేస్తూ, ప్రయోగాలు చేస్తూ వచ్చారు. అప్పటికే భూమి వాస్తవ పరిస్థితికి, రికార్డులలోని సమాచారానికి దూరం బాగా పెరిగిపోయింది.ఈ ప్రయోగాలు పరిస్థితిని ఇంకా అస్తవ్యస్థంగా మార్చాయి. ప్రతి వ్యవసాయక సంవత్సరంలో నిర్వహించే జమాబందీ అనే రికార్డుల తనిఖీ నిల్చిపోయింది. ఇలా తప్పులు తడకలుగా తయారైన భూమి రికార్డులనే కంప్యూటరైజ్ చేసారు. ఆ ప్రక్రియలో మరిన్ని తప్పులు జరిగాయి. వాటిని సరి చేయకుండానే ఈ రికార్డులకు సాధికారిత కల్పించారు. వెబ్ పోర్టల్ ద్వారా మార్పులు, చేర్పులు మొదలుపెట్టారు. మండల రెవిన్యూ కేంద్రంలోని కంప్యూటర్ అసిస్టెంట్ రైతుల జాతకాలు రాసే విధాతగా మారాడు. కంప్యూటర్లపై అవగాన లేని తాహశీల్దార్లు కంప్యూటర్ అసిస్టెంట్‌ను కలెక్టర్‌లా చూసుకోవలసి ఉంటుంది. అక్కడితో ఆగలేదు. మొత్తం సమాచారాన్ని వివిధ ప్రభుత్వ శాఖలు, జాతీయ బ్యాంకులకు ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడంతో రైతుల చేతిలో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలకు దమ్మిడీ విలువ లేకుండాపోయింది. సర్వే నెంబర్లు, సబ్ డివిజన్ నెంబర్లు, విస్తీర్ణాలను రాత్రికి రాత్రే మార్చేస్తారు. భూమి వర్గీకరణ మార్చేస్తారు. అసలు మీ పేరే లేకుండా చేసేయగలరు. భూమి మార్కెట్ విలువ ప్రకారం ఇవ్వవలసిన నజరానా ఇవ్వకపోతే మీరు పెట్టుకున్న రిజిస్ట్రేషన్ సమయానికి ఆన్‌లైన్ రికార్డులో ఏమైనా జరగవచ్చు. ఈ ఎంట్రీల ఆధారంగా పీఎమ్ కిసాన్, ఇతర ప్రభుత్వ సహాయాలు, బ్యాంకుల నుంచి అప్పులు, ఆదాయపు పన్ను మినహాయింపులు ఇలా పలు రకాలైన సేవలు పొందవచ్చు. ఈ రికార్డులో ఉన్న సమాచారాన్ని తీసుకునే వ్యవసాయ శాఖ 'ఇ%-%క్రాప్' బుకింగ్ చేస్తుంది. ఒక రెవిన్యూ గ్రామానికి 38 భూమి రికార్డుల నుండి 23కు అక్కడ నుండి 11కు తగ్గిపోయాయి. వెబ్ లేండ్ రికార్డు తరువాత రంగం మీద నాలుగు మిగిలాయి. ఇందులో 1) పట్టదార్ల వివరాలు చెప్పే 1, 2) సాగుబడి రిజిస్టర్ నెంబర్/ అడంగల్ 3) సర్వే నెంబర్ పటం, 4) గ్రామ పటం. వీటిలో మూడు, నాలుగు సెటిల్మెంట్ రికార్డులు. ఇందులో రెండవదైన సాగుబడి రిజిస్టర్/ అడంగల్‌లో, పట్టాదారు వివరాలను, సాగుదారు వివరాలను ఏ వ్యవసాయ సంవత్సరానికి అ వ్యవసాయ సంవత్సరం నమోదు చేయాలి.కాని అది జరగదు. పట్టాదారునే సాగుదారుగా చూపించేస్తారు. వీటికి నకళ్లు తీసుకొని, సాగులోలేని వారు తామే సాగు అనుభవంలో ఉన్నట్లు కోర్టులను నమ్మించి ఇంజక్షన్ ఆర్డర్స్ తెచ్చి భూమి నుండి నిజమైన సాగుదారుని తొలగిస్తూ ఉంటారు. భూమి రికార్డులు, వాటి యాజమాన్యంలో మార్పులు రాజ్యానికీ, రైతుకూ మధ్య సంబంధాలలో మార్పులకు సంకేతాలు. రైతు నుంచి లభించే శిస్తు వసూలు ఆదాయం ఒకప్పుడు కీలకంగా ఉండిన పరిస్థితి మారి ఇప్పుడు ఒక ఏడాదిలో భూమి ఎన్నిసార్లు చేతులు మారితే అంత లభించే రిజిస్ట్రేషన్ ఆదాయం కీలకమైంది. భూమి రియల్ ఎస్టేట్ సరుకుగా మారింది. సాగుచేయనివారు వ్యవసాయ భూమిని కొనుగోలు చేయకుండా నిలువరించే ఎలాంటి అడ్డంకులు మన రాష్ట్రంలో లేవు. మారుతున్న ఈ కొత్త అవసరం కోసమే, ఆన్‌లైన్ భూమి రికార్డు, ఆఫ్‌లైన్ టైటిల్ గ్యారంటీ.

## మరిచిపోయిన వ్మాయ శిఖరం



కాన్పూర్‌లో జరిగిన ఒక విద్వద్గోష్ఠికి మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్, లాహోర్ ఓరియంటల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ స్వరూప్ మున్నగు విద్వద్వరేణ్యులు విచ్చేసారు. నేను ఇద్దరికీ పరిచితుడినే. ప్రసంగవశాత్తు 'రామకృష్ణ కవిగారిని ఎరుగుదురా?' అని రాహుల్ జీ ప్రశ్నించారు. 'ఎందుకు?' అన్నాను. 'ఏమీ లేదు, ఆయన ఎంత ధన్యజీవి! ఆయన జీవిత సార్థక్యానికి ఒక్క కుందమాల నాటకం చాలు. ఎంత మంచి నాటకం వెలుగుకు తెచ్చారు? అన్నారు రాహుల్ జీ. 'మరి నాట్య శాస్త్రం సంగతో?' అన్నారు లక్ష్మణ్ స్వరూప్ జీ, 'ఆయన జీవితాన్ని ధన్యం చేయడానికి!' అన్నారు మరొకరు. నాకు మాట పెగల్లేదు. గుండె గొంతుకలో కొట్టుకులాడింది. నేను అప్పుడు అనుభవించింది మానుషానందం కాదు. ఉపనిషత్తులు ఉద్ఘోషించిన అతి మానుషానందభూతి అది! అతి కష్టంతో గద్గద కంఠంతో అన్నాను : 'కవిగారు నాకు చాలా పరిచితులు.ఆయన దగ్గర పనిచేసే భాగ్యం నాకు కలిగింది' అని. అక్కడి వారందరి చూపుల్లో కవిగారిని దర్శించినంత సంతోషం తెలిపే రాగరేఖ ఒక్కసారిగా మెరిసింది... తిరుమల రామచంద్ర తమ స్వీయ చరిత్ర 'హంపీ నుంచి హరప్పా దాకా'లో రామకృష్ణ కవిగారిని గురించి రాసిన భాగంలో ప్రారంభ వాక్యాలివి. 'అందరికంటే నెక్కువుగా నాకు చిరకాల మిత్రులు, ఆంధ్ర భాషా వ్మాయం నందు విశేష కృషి చేసిన వారును, దేశాటనము చేసి అపూర్వ పుస్తక సంపాదనము చేసిన వారును శ్రీ మానవల్లి రామకృష్ణకవి గారు...' అని కందుకూరి వీరేశలింగం తమ ఆంధ్ర కవుల చరిత్రములో ప్రస్తావించారు. 'సాహిత్య ప్రపంచంలో మా బోంట్లు తిన్నగా కన్నులు తెరవక పూర్వమే రామకృష్ణ కవి గారు ప్రాచీన ప్రబంధములను ప్రకటించిరి' అని వేటూరి ప్రభాకర శాస్త్రి కీర్తించిన మహావ్యక్తి రామకృష్ణ కవి. బాలాంత్రపు రజనీకాంతరావు సైతం తన 'ఆత్మకథా విభావరి'లో మానవల్లి వారి గురించి రెండు అధ్యాయాలు కేటాయించారు. ముందుతరాలపై మహానుభావుల ప్రభావం అలాగే ఉంటుందేమో. అందుకే, యాభై ఏళ్ళ క్రితం సాహిత్య అకాడమీ 555 పుటల్లో ప్రచురించిన మానవల్లి రామకృష్ణకవి రచనల సంపుటికి రాసిన ముందుమాటలో, 'ఆంధ్ర భాషలో సాహిత్య విమర్శకు భిక్షపెట్టినవారు వీరేనని చెప్పిన అతిశయోక్తి కాజాలదు..' అన్న దేవులపల్లి రామానుజరావు, వ్మాయ పరిశోధనకై చేసిన తపస్సు కవిగారి జీవితము అంటారు. పై ఉటంకింపులను బట్టి రామకృష్ణ కవి గారి అసాధారణ ప్రతిభ ఎంతటిదో అర్థమౌతుంది. చెన్నపురి (నేటి చెన్నై)లోని నుంగంబాకంలో పండిత వంశంలో జన్మించిన మానవల్లి రామకృష్ణకవి కళాశాల విద్య అక్కడే చదివారు. ఆరుకి పై బడిన భాషల్లో అనర్గళమైన పాండిత్యం కలిగిన మానవల్లివారు 16 ఏళ్ళ వయసులో మృగవతి అనే కవిత రాయడం వల్ల ఆయన్ని అందరూ గౌరవంగా 'కవి గారు' అని పిలిచేవారట.భరత నాట్యంలో పిహెచ్.డి చేసిన తమిళనాడు విద్వాంసురాలు శ్రీమతి శశికళ 2023 లో జాతీయ హిందీ, సంస్కృత పరిశోధన పత్రికకు రాసిన వ్యాసంలో కవిగారు మార్చి 20, 1875న జన్మించారని రాశారు. వనపర్తి సంస్థానంలో కొన్నాళ్ళు పనిచేసిన రామకృష్ణ కవి తదనంతరం మద్రాసు ప్రాచ్యలిఖిత భాండాగారంలో ప్రాచీన తాళపత్ర గ్రంథాల అన్వేషణలో అగ్రభాగాన నిలిచారు. 'విస్మృత కవులు' రచన చేసిన రామకృష్ణ కవి శిథిల స్థితిలోనున్న ఎన్నో విలువైన గ్రంథాల్ని సేకరించి భద్రపరిచారు. వేంకటేశ్వరా ప్రాచ్య పరిశోధనా సంస్థలో, విద్యా శాఖాధికారిగా రాజమండ్రిలో ఉపాధ్యాయునిగా కూడా పనిచేశారు. శూద్రకుని వత్సరాజ చరిత్రను నవలగా రాశారు. నన్నెచోడుడి 'కుమార సంభవం' కావ్యాన్ని పరిష్కరించి ప్రకటించి నన్నెచోడుడు నన్నయ కంటే ముందువాడని కవి గారు చేసిన ప్రతిపాదన పండిత లోకంలో ఒక సంచలనం. మెకంజీ కైఫీయత్తుల్ని తెలుగీకరించారు. క్రీడాభిరామం, నీతిసార ముక్తావళి, ప్రబంధ మణిభూషణం, పరతత్వ రసాయనం, అనర్ఘ రాఘవం, త్రిపురాంత కోదాహరణం, శ్రీరంగ మహత్యం, సకాలనీతి సమ్మతం వంటి గ్రంథాలను సేకరించి విశ్లేషణాత్మక పీఠికలతో ప్రకటించారు. వైజయంతి, భారతి, ఆంధ్ర సాహిత్య పరిషత్తు పత్రిక, సరస్వతి మొదలైన పత్రికలలో అనేక విలువైన వ్యాసాలు రాశారు. వాల్మీకి చరిత్రనూ, తరిగొండ వెంగమాంబ, గణపవరపు వెంకటకవి, సోమనాథ సోమయాజి, కస్తూరి భట్టరాజు, చింతపల్లి కవుల్ని వెలుగులోనికి తీసుకువచ్చింది మానవల్లి వారే. తెలంగాణమంతా పర్యటించి 'లిథిక్ రికార్డ్స్ ఆఫ్ హైదరాబాద్ స్టేట్' అనే శాసనాల సంకలన గ్రంథాన్ని ప్రతిబింబాలతో పాటుగా ప్రకటించారు.ఇన్నింటిలోకీ యావత్ తెలుగు జాతి ఆయనకు రుణపడి తీరాల్సిన మహోన్నత కార్యం, మహానుభావుడు అన్నమయ్యను వెలికితీసిన మహత్కార్యం. అదొక్కటి చాలు ఆయన్ని తెలుగు జాతి సారస్వత ఉద్ధారక సమున్నతుడుగా గుర్తించడానికి. డబ్లిన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేసిన మెయిల్స్ డిల్లోన్ తాను పారిస్‌లో విద్యార్థిగా ఉన్నప్పుడు తన అభిమాన టీచర్ సిల్వైన్ లేవి తనకి మొట్టమొదటిసారిగా, రామకృష్ణ మహాకవి గారినే పరిచయం చేశారనీ, ప్రాచీన సంస్కృత సాహిత్యంలో ఎన్నో సందేహాలను కవిగారు నివృత్తి చేశారని అన్నారు. మానవల్లి వారు సంస్కృతంలో నలుగురు ప్రాచీన కవులు రాసిన చతుర్భాణిని 1922లో పరిష్కరించి ఇవ్వగా పాట్నాలోని ఒక ప్రచురణ సంస్థ ముద్రించిందనీ, దానిని తాను డార్జిలింగ్ వద్దగల కుర్సియాంగ్ రేడియో స్టేషన్‌కి డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 1967, 1968 సంవత్సరాలలో తెలుగులోకి అనువదించాననీ ప్రత్యేకంగా ఒక అధ్యాయమే కేటాయించి వెల్లడించారు బాలాంత్రపు రజనీకాంతరావు గారు. మహాపండితుడు, అనుపమేయ సారస్వత సేవకుడు అయిన మానవల్లి వారు తన చివరి దశలో ఆర్థిక సమస్యలతో చెప్పరాని బాధలు అనుభవించారు. కుమారులిరువురూ కలిసి రాలేదు. ప్రభుత్వం గుర్తించి ఎంతో కొంత గౌరవ భృతి ఏర్పాటు చేసింది. తుదకు తిరుపతి వీధుల్లో తిరుగుతూ బిచ్చమెత్తుకుంటున్న మానవల్లి వారిని అక్కడి రిక్షా వాళ్ళు చేరదీయగా ఒక హొటలు వారు దయతలచి భోజనం పెట్టేవారట. అలాంటి దుర్భర పరిస్థితుల్లో తన 91 ఏట 20%-9-%1957న ఆయన తిరుపతిలో మరణించారు. ప్రాచీన గ్రంథాల అన్వేషణలో నేపాల్, బరోడా, బికనీర్, ట్రావెంకోర్, లాహోర్, జోధ్‌పూర్, కేరళ, కలకత్తా... ఇలా దేశం నలుచెరుగులా తిరిగిన మరో తెలుగు కవి కానీ, పరిశోధకుడు కానీ ఆనాటికి, ఈనాటికీ కూడా ఎవరూ లేరు. మారుమూల గ్రామాల్లో సంప్రదాయ పండితులు ఇవ్వడానికి నిరాకరించిన గ్రంథాల్ని ఊరికే చూసి ఇస్తానని తీసుకుని మొత్తం గ్రంథాన్ని మనసులో పెట్టుకుని తిరిగి వచ్చాక వాటిని పొల్లుపోకుండా నకలు చేసేవారట కవిగారు.అందుకేనేమో తిరుమల రామచంద్ర 'ఆయన ధారణశక్తి శక్తిస్వరూపిణి. ఆయన మెదడొక పావురాల గూడు. అవసరమైన శ్లోకాలు ఆ అరల నుంచి కర్బురకాంతుల కపోతాలలాగ వెలుపలికి వచ్చేవి...' అని అన్నారు. ఒకనాడు దేశం యావత్తు గౌరవించిన మానవల్లి రామకృష్ణకవి ఈ రోజు తెలుగు జాతికి సైతం విస్మృతుడయ్యారు. నిత్యం అన్నమాచర్యుల కీర్తనలతో మారుమోగే ఏ ఇంట్లోనూ, కనీసం ఆ వేంకటేశ్వరుని సన్నిధి పరిసరాలలో కూడా అసలు ఆయన గురించి తెలిసిన వారు లేరు. మానవల్లి వారి పేరుతో ఒక పురస్కారం ఏర్పాటు చేస్తే విశేష పరిశోధన చేసే వారికి ప్రోత్సాహంగా వుంటుంది. వేటూరి ప్రభాకర శాస్త్రి మొదలుకుని తిరుమల రామచంద్ర వరకూ ఎందరో విజ్ఞాన జిజ్ఞాసువులకు మార్గదర్శకులుగా నిలిచిన రామకృష్ణ కవి విస్మృత జీవితాన్ని వెలుగులోనికి తీసుకురావడమే ఆయనకు మన తరం ఇవ్వదగ్గ కనీస సార్థక నివాళి.

# 'సమాధి' రాజకీయం

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ పరివార్ సంస్థలు నిర్వహించిన నిరసన ప్రదర్శనకు, పలు అసత్యప్రచారాలు కూడా తోడై నాగపూర్ తీవ్ర మతహింసను చవిచూసింది. దీనిని ఖండిస్తూ, ఔరంగజేబు సమాధి వర్తమానంలో ఒక అనవసరపు అంశంగా ఆరెస్సెస్ వ్యాఖ్యానించడం అత్యధికులకు ఆశ్చర్యం కలిగించింది. నాగపూర్ ఆరెస్సెస్ కేంద్రస్థానం కావడమే కాక, ఔరంగజేబు సహా మొగల్ చక్రవర్తులంతా పరివార్ ప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నాగపూర్ కార్యాలయం పెద్దలకు తెలియకుండానే ఈ వివాదం రేగి, ఇంత హింసాకాండ జరిగిందని అధికులకు ఎందుకో నమ్మకం కలగడం లేదు. చిన్ననిప్పురవ్వచాలు, కాస్తంత గాలితోడైతే ఎన్ని కొంపలనైనా తగలబెట్టవచ్చును. నాగపూర్ హింస కార్యకారణసంబంధాలకంటే, మొత్తంగా మొగల్స్ చుట్టూ ఎంతోకాలంగా సాగుతున్న మత రాజకీయం, వారి సమాధులు, నిర్మాణాలు నిరంతర లక్ష్యాలుగా మారుతూండటం ప్రధానంగా గమనించాలి. ఎవరో అంటిస్తే తప్ప, మత హింస తనకుతానుగా రాజుకోదు. ఈ హింస వెనుక లోతైన, ముందస్తు కుట్ర ఉన్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. ఆయన ఎవరిని లక్ష్యంగా చేసుకొని, ఏ కోణంలో ఆ మాటన్నారో తెలియదు కానీ, పెద్దగా ప్రాచుర్యం లేకుండా పడివున్న ఓ మూడువందల ఏళ్ళకు పైబడిన సమాధిని తొలగించాలని పరివార్ కార్యకర్తలు డిమాండ్ చేయడం వెనుక మాత్రం స్పష్టమైన ఆదేశాలు, నిర్దేశిత లక్ష్యాలూ ఉన్నాయి. ఇటీవలే పేరుమార్చిన ఔరంగాబాద్‌కు సమీపంలోని ఖుల్దాబాద్‌లో పెద్దగా పోల్చుకోవడానికి కూడా గొప్ప ఆనవాళ్ళు లేని ఆ కట్టడం వారిని ఆగ్రహంతో ఊపేస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రే ఆ కట్టడంమీద అంత ద్వేషం ప్రకటించినప్పుడు కర్తవ్యనిర్వాహకులను, కరసేవకులను తప్పుబట్టి ప్రయోజనం లేదు. పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ఉన్నందున, ఖర్మకాలి దానిని కాపాడవలసివస్తున్నదన్న రీతిలో ఫడ్నవీస్ నిండుసభలో వ్యాఖ్యానించారు.ఆ కట్టడం ఊసెత్తడమే మహాపాపం అన్నట్టుగా ఎంతో తేలికగా మాట్లాడారు. ఇక, ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత ఘట్టాలతో కూడిన ఒక నవల



ఆధారంగా తయారైన ఛావా సినిమా మీద ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను లోతుగా గమనించినప్పుడు, నాగపూర్ హింసకు కారణమని ఆయన ఈ సినిమాను తప్పుబట్టినట్టు కనబడదు. పైగా, ఆయన ఈ చిత్రాన్ని అమితంగా ప్రశంసించారు, అందులో చెప్పినవన్నీ నిజాలేనని, చూపినవన్నీ చారిత్రక సత్యాలేనని నిర్ధారించారు. ఆ సినిమా చూసి, అసలు చరిత్రను తెలుసుకొని గుండెలు రగిలినందునే ఈ హింస జరిగిందన్న రీతిలో మాట్లాడారు. నాగపూర్ హింసకు ఎంతో ముందునుంచే సదరు చిత్రం చుట్టూ రాజకీయం నడవడం, ప్రధాని సహా బీజేపీ పెద్దలంతా చిత్రాన్ని మెచ్చుకోవడం, దాని విజయోత్సవ వేడుకల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రోత్సహించడం చూశాం. అందులో ఉన్నది చరిత్ర కాదని, కల్పన అని, ఔరంగజేబు క్రూరుడు కాదని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబూ ఆజ్మీ వ్యాఖ్యానిస్తే, మరాఠా వారసత్వాన్ని అవమానించిన ద్రోహి అంటూ మహాయుతి నాయకులంతా ఆయనను సభనుంచి గెంటివేయడమూ తెలిసిందే. తీవ్ర హింస, విధ్వంసం, వందలాది అరెస్టులతో ప్రస్తుతానికి పరిస్థితులు సద్దుమణిగినట్టు కనిపిస్తున్నప్పటికీ, త్వరలోనే ఔరంగజేబు సమాధికి బాబరీమసీదు గతే పడుతుందన్న హెచ్చరికలు భవిష్యత్ పరిణామాలకు సంకేతాలు. దేశ ఆర్థిక రాజధానినీ, పారిశ్రామికంగా అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాన్నీ ఇటువంటి వివాదాలకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత దేవేంద్ర ఫడ్నవీస్ మీద ఉంది.

## ట్రంప్ టారిఫ్ ఇక్కట్లు బంగారం ధరలకు రెక్కలు



అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా దేశీయ బులియన్ మార్కెట్లలో జ్యువెల్లర్లు, రిటైలర్లు, స్టాకిస్టుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో మంగళవారం బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కరోజే 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,100 వృద్ధి చెంది తిరిగి రూ.89 వేల మార్క్‌ను చేరుకుందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తెలిపింది. సోమవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.87,900 వద్ద ముగిసింది. మరోవైపు 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,100 పుంజుకుని రూ.88,600 పలికింది. సోమవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.87,500 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.1,500 వృద్ధితో రూ.98,000లకు చేరుకుంది. సోమవారం కిలో వెండి ధర రూ.96,500 వద్ద ముగిసింది. కెనడా, మెక్సికో, చైనాలపై విధించిన టారిఫ్‌లు యధాతథంగా అమల్లోకి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ధృవీకరించడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయని బులియన్ వ్యాపారులు చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలకు ప్రతిగా యూఎస్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు పెంచుతామని చైనా, కెనడా ప్రకటించడంతో నార్త్ అమెరికా పొడవునా ఉద్రిక్తతల పెరుగుదలకు దారి తీసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఏప్రిల్ డెలివరీ తులం బంగారం ధర రూ.806 పుంజుకుని రూ.86,190 వద్ద స్థిర పడింది. 'కామెక్స్ గోల్డ్‌లో బంగారం ధర ఒక శాతానికి పైగా పెరిగి పాజిటివ్‌గా ఉంది. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పెంచుకున్నా.. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ స్వల్పంగా పతనమైంది. కెనడా, మెక్సికో, చైనాలపై అమెరికా దిగుమతి సుంకాలు, అమెరికాపై చైనా, కెనడా ప్రతీకార దిగుమతి సుంకాల పెంపునకు దిగాయి. ఫలితంగా ఇన్వెస్టర్ల మదుపునకు స్వర్గధామంగా నిలిచిన బంగారం ధరకు రెక్కలొచ్చాయి' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది తెలిపారు. ఇక ఎంసీఎక్స్‌లో కిలో వెండి మే డెలివరీ ధర రూ.472 పుంజుకుని రూ.96,482 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఏప్రిల్ కాంట్రాక్ట్స్ ఔన్స్ బంగారం ధర 32.70 (1.13 శాతం) డాలర్లు పెంచుకుని 2,933.80 డాలర్లకు చేరుకుంది. ఇదిలా ఉంటే స్పాట్ గోల్డ్ ఔన్స్ బంగారం ధర ఒకశాతం పెరిగి 2,921.42 డాలర్లకు చేరుకుంది.

## మాధాబి పురి బుచ్ వ్యతిరేక ఆదేశాలపై బాంబే హైకోర్టు స్టే
## నాలుగు వారాల్లో అఫిడవిట్ వేయాలని ఫిర్యాదీ దారుకు ఆదేశం

దేశీయ స్టాక్ మార్కెట్‌ల నియంత్రణ సంస్థ సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధాబి పురీ బుచ్, మరో ఐదుగురు అధికారులకు వ్యతిరేకంగా ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై మంగళవారం బాంబే హైకోర్టు స్టే



విధించింది. స్టాక్ మార్కెట్‌లో మోసం, రెగ్యులేటరీ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లను విచారించిన ఏసీబీ కోర్టు.. సెబీ మాజీ చైర్ పర్సన్ మాధాబి పురీ బుచ్, మరో ఐదుగురు అధికారులకు వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. అయితే ఏసీబీ న్యాయస్థానం పూర్తి వివరాలను పరిశీలించకుండానే తీర్పు చెప్పిందని జస్టిస్ శివ్‌కుమార్ డిగె సారథ్యంలోని బాంబే హైకోర్టు సింగిల్ బెంచ్ వ్యాఖ్యానించింది. తదుపరి విచారణ చేపట్టే వరకూ స్టే అమల్లో ఉంటుందని పేర్కొంది. దీనిపై ఫిర్యాదీ దారు నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధాబి పురి బుచ్, ముగ్గురు సెబీ హోల్‌టైం డైరెక్టర్లు అశ్వనీ భాటియా, అనంత్ నారాయణ్ జీ, కమలేశ్ చంద్ర వర్షనేయ్, బీఎస్ఈ ఎండీ కం సీఈఓ సుందర రామన్ రామమూర్తిలపై ఒక మీడియా ప్రతినిధిగా పని చేస్తున్న సపన్ శ్రీవాత్సవ చేసిన ఫిర్యాదు చేశారు. సపన్ శ్రీవాత్సవ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక న్యాయస్థానం.. మాధాబి పురి బుచ్ సహా ఐదుగురిపై కేసు నమోదు చేయాలని ఏసీబీని ఆదేశించింది. నిందితులు భారీ స్థాయిలో ఆర్థిక అవకతవకలు జరిగాయని, రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించారని, అవినీతికి పాల్పడ్డారని సపన్ శ్రీవాత్సవ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలని కోరుతూ సెబీ మాజీ చీఫ్ మాధాబి పురి బుచ్ సహా ఐదుగురు బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

## అమల్లోకి ట్రంప్ టారిఫ్‌లు మార్కెట్‌లు
## విలవిల రిలయన్స్ సహా బ్లూ చిప్ కంపెనీలకు నష్టాలు



కెనడా, మెక్సికో, చైనాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెంచిన టారిఫ్ అమల్లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా మంగళవారం భారీగా పతనం అయ్యాయి. విదేశీ మదుపర్లు నిర్విరామంగా పెట్టుబడులు ఉపసంహరిస్తుండటంతో వరుసగా మూడోసెషన్‌లోనూ నష్టాల పాలైన బీఎస్ఈ -50 ఇండెక్స్ సెన్సెక్స్ మంగళవారం 96 పాయింట్ల పతనంతో 73 వేల పాయింట్ల దిగువన స్థిర పడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 96.01 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30లో 18 స్టాక్స్ నష్టాలతో ముగిస్తే, 12 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 452.4 పాయింట్ల నష్టంతో 72,633.54 పాయింట్ల కనిష్టానికి పతనమైనా ట్రేడింగ్ ముగిసే సమయానికి రికవరీ సాధించింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా పదో సెషన్‌లో నష్టాలతో ముగిసింది. 36.65 పాయింట్లు పతనమై 22,082.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 22 వేల దిగువన 21,974.45 పాయింట్ల వద్ద ట్రేడయింది. అంతర్గత ట్రేడింగ్‌లో నష్టాల నుంచి రికవరీ సాధించింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి ఇండియా, టైటాన్, హిందూస్థాన్ యూనీ లివర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలతో ముగిశాయి. మరోవైపు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), జొమాటో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంకు లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్, సియోల్ నష్టాలతో ముగిస్తే, షాంఘై లాభాలతో స్థిర పడింది. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సోమవారం అమెరికా మార్కెట్‌లు నష్టపోయాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.37శాతం పతనమై 70.64 డాలర్లు పలుకుతోంది. సోమవారం నాడు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,788.29 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# ఈ మూడు ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లలో ఇన్వెస్టర్లకు లాభాలు

2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 16.6% పెరిగి రూ.2,827 కోట్లకు చేరుకుంది. నికర లాభం 24.6% పెరిగి రూ.142 కోట్లకు చేరుకుంది. (ఇండియా) లిమిటెడ్ అనేది భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని. ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు అంటే లు ఎల్లప్పుడూ ఆకర్షణీయమైన పెట్టుబడి అవకాశాలుగా పరిగణిస్తారు. ఎందుకంటే అవి స్థిరత్వం, డివిడెండ్ల ద్వారా క్రమం తప్పకుండా ఆదాయం వంటి అనేక మంచి అంశాలను కలిగి ఉంటాయి. ఈ కంపెనీలలో ప్రభుత్వం కనీసం 51 శాతం వాటాను కలిగి ఉంది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. ఇక్కడ మనం 100 శాతం స్కోరు ఉన్న మూడు పీఎస్‌యూ స్టాక్‌ల గురించి తెలుసుకుందాం. ఇది పియోట్రోస్కీ స్కోర్. ఇది పెట్టుబడిదారులకు కంపెనీ ఆర్థిక స్థితి గురించి తెలుసుకోవడానికి సహాయపడే సాధనం. ఈ స్కోరు 0-9 మధ్య ఇస్తారు. 9 అంటే కంపెనీ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని అర్థం. 7 నుండి 9 మధ్య స్కోరు ఉన్న మూడు స్టాక్‌ల పేర్లు చూద్దాం. ప్రత్యేకత ఏమిటంటే వాటి ధర రూ.100 కంటే తక్కువ.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర: దీని షేరు ధర రూ.47 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు ఇది 1.2% లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.34,319.7 కోట్లు. ప్రెసిడెంట్ బహిరంగంగా 79.6% వాటాను కలిగి ఉన్న కొన్ని స్టాక్‌లలో ఇది ఒకటి.

దీని పియోట్రోస్కీ స్కోరు 7: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం దాదాపు 19.4% పెరిగి రూ. 2,943.6 కోట్లకు చేరుకుంది. నికర లాభం 36% పెరిగి రూ.1,406.7 కోట్లకు చేరుకుంది. ఎన్?బిసిసి (ఇండియా) లిమిటెడ్: దీని షేరు ధర రూ.74.5 వద్ద ఉంది. సోమవారం ఒక రోజు ముందు రోజు ఇది 2.2% పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.19,883 కోట్లు. ఇందులో ప్రభుత్వ ఆధీనంలో ఉండే షేర్లు రాష్ట్రపతి పేరుపై వాటా 61.75% కలిగి ఉంటుంది. దీని





పియోట్రోస్కీ స్కోరు 8: 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 16.6% పెరిగి రూ.2,827 కోట్లకు చేరుకుంది. నికర లాభం 24.6% పెరిగి రూ.142 కోట్లకు చేరుకుంది. (ఇండియా) లిమిటెడ్ అనేది భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని నవరత్న సంస్థ. ఇది ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్ రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో పనిచేస్తుంది.

### బాల్మర్ లారీ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

దీని స్టాక్ ధర రూ. 62.9. అంతకుముందు రోజు సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో 2.4% పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,343 కోట్లు. ఇందులో రాష్ట్రపతి పేరుపై ఉండే వాటా 59.67%. 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో కంపెనీ ఆపరేటింగ్ ఆదాయం 8% పెరిగి రూ.633 కోట్లకు చేరుకుంది. అయితే నికర లాభం 6% తగ్గి రూ.64 కోట్లకు చేరుకుంది. బాల్మర్ లారీ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ ఇండస్ట్రియల్ ప్యాకేజింగ్, గ్రీజులు అండ్ లూబ్రికెంట్లు, లెదర్ కెమికల్స్ వ్యాపారంలో ఉంది. టీవీ9 ఏ స్టాక్‌లలోనూ పెట్టుబడి పెట్టమని సిఫార్సు చేయదు. పెట్టుబడి పెట్టే ముందు మీరు మీ ఆర్థిక సలహాదారుడి సలహా తీసుకోవాలి. ఏవైనా లాభాలు లేదా నష్టాలకు వెబ్‌సైట్ బాధ్యత వహించదు.

# ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం ఏదో తెలుసా? ఇక్కడ లక్షలాది మంది మిలియనీర్లు!



ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అమెరికా ఆధిపత్యం చెలాయించింది. మనం టాప్ 10 జాబితాను పరిశీలిస్తే, వారిలో తొమ్మిది మంది అమెరికాకు చెందినవారు. కానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు ఏ నగరంలో నివసిస్తున్నారో మీకు తెలుసా? ఆ నగరమే న్యూయార్క్. ఈ అమెరికన్ నగరం 2024 హెన్లీ అండ్ పార్టనర్స్ జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అనే బిరుదును మరోసారి పొందింది. ఈ నగరంలో 349,500 మంది మిలియనీర్లు, 675 మంది సెంట్-మిలియనీర్లు (కనీసం %వి%100 మిలియన్ల సంపద ఉన్న వ్యక్తులు), 60 మంది బిలియనీర్లు ఉన్నారు. అందుకే దీనిని ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరం అని పిలుస్తారు. ప్రపంచంలోని 50 ధనిక నగరాల జాబితాలో 11 నగరాలు అమెరికా నుండి ఉన్నాయి. 2023 సంవత్సరంలో, న్యూయార్క్ ఆర్థిక వ్యవస్థ దాదాపు 1 ట్రిలియన్లు. అమెరికన్ స్టాక్ మార్కెట్ వాల్ స్ట్రీట్ ఈ నగరంలో ఉండటం వల్ల దీనిని అమెరికా ఆర్థిక రాజధాని అని కూడా పిలుస్తారు. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు ప్రపంచంలోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్లు. సెక్యూరిటీల పరిశ్రమ ఒక్కటే 181,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది మరియు బిలియన్ల డాలర్ల పన్నులను చెల్లిస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రముఖ ఆర్థిక సంస్థల ప్రధాన కార్యాలయాలు కూడా ఇక్కడే ఉన్నాయి. వీటిలో జేపీ మోర్గాన్ చేజ్, సిటీ గ్రూప్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్ ఉన్నాయి.

### రియల్ ఎస్టేట్‌లో కూడా ముందంజలో..

ఈ నగరం మీడియా, టెక్నాలజీ, ఫ్యాషన్, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్‌లలో కూడా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ఇక్కడ సాంకేతిక పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఈ నగరంలో తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. ఫ్యాషన్ పరిశ్రమలో దాదాపు 180,000 మంది పనిచేస్తున్నారు. ది న్యూయార్క్ టైమ్స్, %చీదీజ%, కొండే నాస్ట్ వంటి ప్రధాన మీడియా సంస్థలు కూడా ఇక్కడి నుండి పనిచేస్తాయి. న్యూయార్క్‌లో ఇల్లు కొనడం అంత సులభం కాదు. ఇక్కడి స్థిరాస్తి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది. నగరంలోని ఫిఫ్త్ అవెన్యూ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన షాపింగ్ వీధిగా పరిగణిస్తారు. ఇక్కడ ఇంటి అద్దె కూడా అమెరికాలోనే అత్యధికం. ఇంత ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు ఇక్కడ నివసించడానికి ఇష్టపడతారు. న్యూయార్క్‌ను వివిధ సంస్కృతుల సంగమం అని కూడా అంటారు. దీని జనాభా దాదాపు 82 లక్షలు. 800 భాషలు మాట్లాడే ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. అందుకే ఈ నగరం ప్రపంచం నలుమూలల నుండి ప్రతిభావంతులైన వ్యక్తులను ఆకర్షిస్తుంది. దీనిని అవకాశాల నగరం అని కూడా పిలుస్తారు.

# మీకు పాన్‌కార్డ్ ఉందా ఈ తప్పు చేస్తే రూ.10 వేల జరిమానా జాగ్రత్త!




పాన్‌కార్డు.. ఇది ఆర్థిక లావాదేవిలకు సంబంధించి తప్పనిసరి కావాల్సిందే. పాన్ లేనిది బ్యాంకు అకౌంట్ నుంచి వివిధ లావాదేవీలకు, అలాగే ఆదాయపు పన్నుకు సంబంధించిన అంశాలలో తప్పనిసరి కావాల్సిందే. అయితే పాన్ విషయంలో ఈ పొరపాట్లు చేస్తే రూ.10 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం అధునాతన ఇ-గవర్నెన్స్ చొరవల ద్వారా పర్మనెంట్ అకౌంట్ నంబర్ తో అనుబంధించబడిన అన్ని సేవలను మెరుగుపరుస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం 2.0ని ప్రవేశపెట్టింది. ఇది నకిలీ లను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఎక్కువ పాన్‌కార్డులు కలిగి ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి. నకిలీ పాన్‌కార్డులను కలిగి ఉన్నవారిపై కఠినమైన చర్యలను అమలు చేయాలని ఆదాయపు పన్ను శాఖ నిర్ణయించింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఏదైనా అదనపు పాన్‌కార్డును అప్పగించడంలో విఫలమైతే రూ.10,000 వరకు జరిమానా విధించవచ్చు. ఒక వ్యక్తి వద్ద ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డు ఉండటం నేరం. అలాంటి వారు బేషరతుగా ఎక్కువగా ఉన్న పాన్‌లను ఆదాయపు పన్ను శాఖకు అందించాలి. 1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. పన్ను చెల్లింపుదారులు, పన్ను చెల్లించనివారు ఇద్దరూ ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులను కలిగి ఉండటం నిషేధం. ఒక వ్యక్తి అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా నకిలీ పాన్ కార్డును కలిగి ఉంటే, దానిని ఆలస్యం చేయకుండా అప్పగించడం తప్పనిసరి. ఇలా చేయకుంటే ప్రభుత్వం నుండి తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. ఈ సమస్యను అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా నకిలీ పాన్ కార్డుల గుర్తింపును సులభతరం చేస్తున్నారు.

పాన్ 2.0 పథకం: ఇటీవల ఆమోదించిన 2.0 పథకం పాన్, పన్ను మినహాయింపు నిర్వహణను క్రమబద్ధీకరించడం, ఆధునీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని లక్ష్యాలలో నకిలీ పాన్ కార్డులను తొలగించడం, మోసపూరిత కార్యకలాపాలను నిరోధించడం ఉన్నాయి. అదనంగా ప్రభుత్వం పాన్, లకు సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ప్రతి వ్యక్తి ఒకే పాన్ కార్డును కలిగి ఉండేలా చూసుకోవడానికి ఈ ప్రయత్నం. తద్వారా మోసాలు జరిగే అవకాశం తగ్గుతుంది. డూప్లికేట్ లేదా సెకండరీ పాన్ కార్డును అప్పగించని వ్యక్తులకు సెక్షన్ 272%దీ% కింద నిర్దేశించిన విధంగా రూ. 10,000 వరకు జరిమానా విధించవచ్చు. ఇంకా, అటువంటి వ్యక్తులు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అలాగే బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలలో అంతరాయాలను అనుభవించవచ్చు. ఈ జరిమానా విధించకుండా ఉండటానికి, ఏవైనా అదనపు పాన్ కార్డులను వెంటనే అప్పగించడం మంచిది. నకిలీ పాన్ కార్డులకు వ్యతిరేకంగా ప్రభుత్వం దృఢమైన వైఖరిని అవలంబిస్తోంది. ఉద్దేశపూర్వకంగా బహుళ పాన్ కార్డులను ఉపయోగించే వారు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332